అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 204 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 02 సోమవారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

# 6G భారత్‌లో 6జీ?



- ప్రపంచంలో అగ్రగామిగా ఎదిగేందుకు సిద్ధం
- వడివడిగా కేంద్ర ప్రభుత్వం అడుగులు
- ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- 6జీ సెమికండక్టర్ల తయారు చేసే యోచన
- టెలికాం కంపెనీ ప్రతినిధులతో చర్చలు

> మోడీ ప్రకటన తర్వాత జ్యోతిరాదిత్య 6జీ టెక్నాలజీని ప్రారంభించేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తద్వారా భారతదేశంలో 6జీ టెక్నాలజీని మొదట ప్రారంభించవచ్చు. ఇంటర్నెట్‌లోని సమాచారం టెలికాం ఆపరేటర్లు సమావేశంలో రైట్ ఆఫ్ వే అనుమతులను సరళీకృతం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే.. భారతదేశంలో 6జీ సేవలను ప్రారంభించడం కోసం ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. తద్వారా 6జీ హై స్పీడ్ ఇంటర్నెట్ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకురావచ్చు. భారతదేశం 5జీ, 6జీ నెట్‌వర్క్‌లను ఫుల్‌ప్రూఫ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది

**ముంబై, సెప్టెంబర్ 01,** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాని మోదీ ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా.. 6జీ సాంకేతికత గురించి తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అభివృద్ధి చెందుతోందని.. అంతర్జాతీయంగా ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకే మొబైల్ డేటా ప్లాన్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో 5జీ సాంకేతికత అందుబాటులో ఉందని.. త్వరలోనే 6జీ సాంకేతికతను ప్రజలకు పరిచయం చేసేందుకు భారత్ వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 6జీ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు కూడా తెలిపారు. దీంతో 6జీ సాంకేతికత దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రపంచంలో అగ్రగామిగా ఎదగడానికి భారతదేశం 6జీ సాంకేతికతని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. టెలికాం సర్వీస్ ప్రొవైడర్స్ (టీఎస్‌పీ)పై ఇటీవల ఏర్పాటు చేసిన స్టేక్‌హోల్డర్ అడ్వైజరీ కమిటీ (ఎస్‌ఎసీ)తో కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని రెండో సమావేశాన్ని నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

మిగతా 2లో

## పెండింగ్ కేసులు తగ్గించేందుకు పక్కా ప్రణాళిక

- కేసుల నిర్వహణకు కమిటీలు
- మూడు దశల్లో కేసుల పరిష్కారానికి చర్యలు
- సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్



పెండింగ్ కేసులను తగ్గించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. భారత్ మండపంలో ఆదివారం జరిగిన జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సులో పాల్గొని ప్రసంగించారు.

2

## ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో ఉండాలి

- నిరంతరం వరద ప్రవాహాన్ని పర్యవేక్షించాలి
- నీటి పారుదల శాఖ సిబ్బందికి సెలవులు రద్దు
- మంత్రి ఉత్తమ్ కుమార్

2



భారీ వర్షాల నేపథ్యంలో ఏఈల నుంచి సీఈల దాకా క్షేత్రస్థాయిలోనే ఉండి వరద ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.

## అండగా ఉంటాం

**సీఎం రేవంత్‌కి కేంద్రమంత్రి అమిత్ షా భరోసా**



రాష్ట్రంలో వరద తీవ్రతపై కేంద్రం స్పందించింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి పరిస్థితిని సమీక్షించారు. కేంద్రం తరపున అన్ని రకాల సాయం అందిస్తామని అమిత్ షా భరోసా ఇచ్చారు.

2

## వరద నీటిని వృథా చేయొద్దు

- రిజర్వాయర్లకు ఏకధాటిగా లిఫ్టింగ్ చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



భారీవర్షాలతో వచ్చిన వరద నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాలకు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా లిఫ్ట్ చేసి రిజర్వాయర్లు నింపాలని ఆయన సూచించారు.

2

# జల దిగ్బంధం

- జల దిగ్బంధంలో పల్లెలు, కాలనీలు.. ఇండ్లలోకి నీళ్లు చెరువులకు గండ్లు..
- నీటమునిగిన పంట పొలాలు ప్రభుత్వం హైఅలర్ట్.. కలెక్టరేట్లలో కంట్రోల్‌రూములు
- సహాయ చర్యలపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ వరద నష్టంపై ఫోన్ చేసిన ప్రధాని మోదీ
- మరో 24 గంటలు భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ విద్యాసంస్థలకు సెలవు



**హైదరాబాద్:** సెప్టెంబర్‌లో ఎన్నడూ లేనంతగా రికార్డు వాన దంచికొట్టింది. ఎడతెరపిలేని భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలమయ్యాయి. అత్యంత భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వాయుగుండం ప్రభావంతో పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఒక్కరోజే 30 సెం.మీపైగా వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో 45.65 సెం.మీ, చిన్నగూడూరులో 45.16 సెం.మీ, నర్సింహులపేటలో 40.58, నెల్లికుదురులో 38.35 సెం.మీ, దంతాలపల్లిలో 35.09 సెం.మీ, మరిపెడలో 34.42 సెం.మీ, సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 34.13 సెం.మీ, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో 33.02 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైంది. సెప్టెంబర్‌లో సాధారణ వర్షపాతం 16.28 సెం.మీగా వాతావరణ శాఖ గుర్తించింది. 2006 సెప్టెంబర్

మిగతా 2లో

## అయ్యో పాపం..

**ముగ్గురి పిల్లలకు విషమిచ్చి, ఆపై తల్లి ఆత్మహత్య**



గోరు ముద్దలు తినిపించాల్సిన చేతితోనే ఆ మాతృమూర్తి పిల్లలకు విషమిచ్చి ఆయువు తీసింది. ఈ గుండెలు పిండే విషాదకర సంఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండాలి

హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో ఏఈఈల నుంచి సీఈల దాకా క్షేత్రస్థాయిలోనే ఉండి వరద ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో రెడ్ అలర్ట్ నేపథ్యంలో నీటిపారుదలశాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్టు తెలిపారు.ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గండ్లు పడిన చోట యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. సూర్యాపేట జిల్లాలో కోదాడ, హుజుర్‌నగర్ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో తాను సోమవారం పర్యటించనున్నట్టు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

### అయ్యో పాపం..

సంగారెడ్డి : జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నవమాసాలు మోసి కనిపెంచిన తల్లే ఆ పిల్లల పాలిట మృత్యువుగా మారింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో రుద్రారం గ్రామంలో ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులు పడ్డ ఓ తల్లి చావే శరణమని భావించింది. తన ముగ్గురి పిల్లలకు విషం ఇచ్చి చంపి ఆపై తాను ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### అండగా ఉంటాం

ఢిల్లీ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి రాష్ట్రంలో వరద పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వరదల వల్ల జరిగిన నష్టాన్ని అమిత్ షాకు సీఎం వివరించారు. ప్రాణ నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని కేంద్ర హోంమంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన వరద సహాయక చర్యలు అందిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు.అంతకుముందు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూడా అమిత్ షాకు రాష్ట్రంలో పరిస్థితిని వివరించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో నష్టం భారీగా ఉందని వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలను ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు అమిత్ షా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తూ ఆదేశాలు జారీచేశారు.

### వరద నీటిని వృథా చేయొద్దు

హైదరాబాద్: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టులో నీటినిల్వపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఎగువన కురిసిన వర్షాలతో పాటు కడెం నుంచి వస్తున్న వరదతో పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండిందని, ఎల్లంపల్లి గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి వదులుతున్నట్లు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్ తెలిపారు. ఎల్లంపల్లికి వచ్చిన వరద నీటిని వీల్కెనంత మేరకు ఎత్తిపోయాలని, రోజుకు ఒక టీఎంసీకి తగ్గకుండా డ్రా చేయాలని అధికారులను ఆదేశించారు.

ఏకధాటిగా లిఫ్టింగ్‌కు ఆదేశం : నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా లిఫ్ట్ చేసి రిజర్వాయర్లు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్‌తో పాటు రంగనాయక సాగర్, మల్లన్నసాగర్ వరకు జలాశయాల్లోకి ఏకధాటిగా నీటిని లిఫ్ట్ చేయాలని ఆదేశించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు సామర్థ్యం 20 టీఎంసీలు కాగా ప్రస్తుతం 18.45 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. కడెం ప్రాజెక్టు నుంచి ప్రవాహం ఉధృతంగా వస్తుండటంతో నంది, గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా మిడ్ మానేరుకు నీటిని తరలిస్తున్నట్లు తెలిపారు.

నిజాంసాగర్ వరకు పంపింగ్ : మిడ్‌మానేరు ప్రాజెక్టు సామర్థ్యం 27 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15 టీఎంసీలు సీఎం రేవంత్‌కు అధికారులు వివరించారు. అక్కడి నుంచి 14 వేల క్యూసెక్కులకు పైగా లోయర్ మానేరు డ్యామ్‌కు, మరో 6400 క్యూసెక్కులు అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా రంగనాయక్ సాగర్‌కు తరలిస్తున్నట్లు వివరించారు. రంగనాయక సాగర్ నుంచి నీటిని పంపింగ్ చేసి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నింపాలని అక్కడి నుంచి సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్ట్ వరకు నీటిని తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

మల్లన్నసాగర్ సామర్థ్యం 50 టీఎంసీలు కాగా ప్రస్తుతం 11.43 టీఎంసీలు, కొండపోచమ్మ సాగర్‌లో 15 టీఎంసీల కెపాసిటీ ఉండగా 7.91 టీఎంసీ నీళ్లున్నాయని అధికారులు తెలిపారు. కేంద్ర జల సంఘం మార్గదర్శకాల ప్రకారం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో సాధ్యమైనంత వరకు నీటిని నిల్వ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మల్లన్నసాగర్‌లో గరిష్ఠంగా 18 నుంచి 20 టీఎంసీలు, కొండపోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీల నిల్వ చేయాలని ఆదేశించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

### భారత్‌లో 6జీ... ?

టెలికాం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియా, బీఎస్ఎన్ఎల్ ప్రతినిధులతో చర్చలు జరిపింది.గత వారంలో టెలికాం ఆపరేటర్లతో జరిగిన రెండో సలహా కమిటీ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. అక్కడ 6జీ టెక్నాలజీ అభివృద్ధిలో ముందడుగు వేయాలని కోరారు. మోడీ ప్రకటన తర్వాత జ్యోతిరాదిత్య 6జీ టెక్నాలజీని ప్రారంభించేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తద్వారా భారతదేశంలో 6జీ టెక్నాలజీని మొదట ప్రారంభించవచ్చు. ఇంటర్నెట్‌లోని సమాచారం టెలికాం ఆపరేటర్లు సమావేశంలో రైట్ ఆఫ్ వే అనుమతులను సరళీకృతం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే.. భారతదేశంలో 6జీ సేవలను ప్రారంభించడం కోసం ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. తద్వారా 6జీ హై స్పీడ్ ఇంటర్నెట్ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకురావచ్చు. భారతదేశం అత్యంత వేగంగా 5జీ టెక్నాలజీని విడుదల చేస్తున్న దేశం. భారతదేశం 5జీ, 6జీ నెట్‌వర్క్‌లను ఫూల్‌ప్రూఫ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అలాగే స్వదేశీ సాంకేతికతను ఇందులో ఉపయోగించాలి. అందుకే 6జీ సెమీకండక్టర్లను దేశీయంగానే తయారు చేయాలని భారత్ భావిస్తోంది.

అసలేంటీ 6జీ నెట్‌వర్క్..?

5జీ నెట్‌వర్క్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షనే ఈ 6జీ నెట్‌వర్క్. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందుబాటులో ఉన్నాయి. త్వరలో దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు సైతం 5జీ సేవలు విస్తరించనున్నట్లు టెలికాం నెట్‌వర్క్ సంస్థలు చెబుతున్నాయి. ఇక 6జీ నెట్‌వర్క్ 5జీ కంటే వెయ్యి రెట్ల వేగంతో పనిచేస్తుంది. టెలికాం విభాగం (ఆనీ) విడుదల చేసిన 6జీ డాక్యుమెంట్ ప్రకారం.. 5జీ నెట్‌వర్క్ సెకనుకు 10 గిగాబైట్స్ వేగంతో పనిచేస్తే.. 6జీ సెకనుకు ఒక టెరాబైట్ వేగంతో పనిచేస్తుంది. ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ల పరంగా 5జీ ఆపరేటర్లు 24 గిగాహెడ్జ్ నుంచి 66 గిగాహెడ్జ్ స్పెక్ట్రమ్ వేవ్‌లను ఉపయోగిస్తుంటారు. దీనివల్ల డేటా బదిలీ వేగంగా జరుగుతుంది. 6జీ టెక్నాలజీలో మాత్రం స్పెక్ట్రమ్ వేవ్‌లు 30 గిగా హెడ్జ్‌ల నుంచి 300 గిగాహెడ్జ్‌లను దాటి టెరాహెడ్జ్‌ల వరకు ఉపయోగించవచ్చు.ప్రస్తుతం సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ సిటీలు, రిమోట్ హెల్త్‌కేర్ వంటి సేవల్లో 5జీ నెట్‌వర్క్ కీలకం కానుంది. 6జీ ద్వారా ఈ సేవలు మరింత ఆధునిక సాంకేతికతతో వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని టెక్నాలజీ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు 6జీ నెట్‌వర్క్ ద్వారా హెచ్‌డీ క్వాలిటీ కలిగిన 100 సినిమాలను ఒక నిమిషంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా కారులో లేదా విమానంలో ప్రయాణిస్తూ.. ఫోన్ ద్వారా వేర్వేరు సాంకేతికతలను ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది.దీని వల్ల ఎంత దూరంలో ఉన్న డివైజ్‌లనైనా ఫోన్‌తో కంట్రోల్ చేయడంతోపాటు.. ఒకేసారి అధిక సంఖ్యలో వేర్వేరు గ్యాడ్జెట్‌లతో అనుసంధానం కావచ్చు. 6జీ నెట్‌వర్క్ వాస్తవిక ప్రపంచానికి, డిజిటల్ వరల్డ్‌కు మధ్య ఉన్న దూరాన్ని చెరిపేస్తుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు 6జీ సేవలను ప్రపంచ దేశాలతోపాటు మన దేశంలోనూ ఏక కాలంలో ప్రారంభించేలా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది.

## పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు పక్కా ప్రణాళిక

ఢిల్లీ సెప్టెంబర్: పెండింగ్ కేసులను తగ్గించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. భారత్ మండపంలో ఆదివారం జరిగిన జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ప్రణాళికలో మూడు ప్రధాన దశలు ఉన్నాయన్నారు. తొలి దశలో జిల్లాస్థాయిలో కేసుల నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేస్తారన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, రికార్డుల స్థితిగతులను కమిటీలు పరిశీలిస్తాయన్నారు. రెండో దశలో పది నుంచి 30 ఏళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరిస్తారని.. మూడో దశలో పదేళ్లకుపైగా ఉన్న కేసులను జనవరి 2025 నుంచి జూన్ 2025 వరకు విచారిస్తారన్నారు. సాంకేతిక, డేటా నిర్వహణ వ్యవస్థలు అవసరమన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడానికి ఇతర చర్యలు, వివాదాలను పరిష్కరించడానికి చొరవ తీసుకోనున్నట్లు తెలిపారు. ఇటీవల సుప్రీంకోర్టు తొలిసారిగా జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహించి.. ఇందులో వెయ్యి కంటే ఎక్కువ కేసులను పరిష్కరించింది. సీజేఐ మాట్లాడుతూ జిల్లా కోర్టుల్లో కేవలం 6.7శాతం మౌలిక సదుపాయాలు మాత్రమే స్నేహపూర్వకంగా ఉన్న పరిస్థితిని మార్చాలని చెప్పింది. కోర్టులో మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు తదితరాలను ఆడిట్ చేయడంతోపాటు ఈ-సేవా కేంద్రాలు, వీడియో కాన్ఫరెన్స్ పరికరాల వినియోగాన్ని పెంచామన్నారు. మన కోర్టులు సమాజంలోని అన్ని వర్గాల వారికి, ముఖ్యంగా మహిళలు, వికలాంగులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన వర్గాలకు సురక్షితంగా, స్నేహపూర్వకంగా ఉండేలా చూసుకోవాలన్నారు. న్యాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యానికి తల్లి పిలుస్తారన్నారు. సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవం మనకు గర్వకారణమని.. నేడు న్యాయవ్యవస్థలో వివిధ స్థాయిలలో పనిచేస్తున్న గొప్ప వ్యక్తులందరికీ ఒకే ఒక లక్ష్యం ఉందన్నారు.

## జలదిగ్బంధం..

19న కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలో 44.06 సెం.మీ వర్షపాతం నమోదైంది. 18 సంవత్సరాల తర్వాత 2024 సెప్టెంబర్ 1న మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో 45.65 సెం.మీ వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. భారీవర్షాలతో వరద ఉప్పొంగుతున్నది.

ప్రాజెక్టులు, చెరువులు, వాగులు, వంకలు నీటితో కళకళలాడుతున్నాయి. చెరువులు అలుగు పారి గండ్లు పడుతున్నాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. పల్లెలు, లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఇండ్లలోకి చేరిన నీళ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో గాలివాన బీభత్సానికి సుమారు 200 ఎకరాల్లో అడవి ధ్వంసమైంది. భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. వాజేడు మండలం చీకుపల్లి అటవీప్రాంతంలోని తెలంగాణ నయాగార బొగత ఉధృతంగా జాలువారుతున్నది. దీంతో అటవీశాఖ అధికారులు సందర్శనను నిలిపివేశారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల ఆలయం ఎదుట మంజీరానది వనదుర్గా ప్రాజెక్టు మత్తడి దుంకడంతో అధికారులు ఆలయాన్ని మూసివేశారు. నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు దేవస్థానంపైకి ఘాట్ రోడ్డులో వాహనాల రాకపోకలను నిషేధించారు.

సాగర్, మూసీ కాల్వలకు గండ్లు

వరద పోటెత్తుండంతో కోదాడ నియోజకవర్గ పరిధిలోని నడిగూడెం సమీపంలో నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు గండి పడింది. దాంతో రామచంద్రాపురం గ్రామంలోకి నీళ్లు చేరడంతో జలదిగ్బంధంలో చిక్కుకుంది. పంటలు నీటమునిగాయి. ఇక సూర్యాపేట మండలం పిల్లలమర్రి సమీపంలో మూసీ ఎడమ కాల్వకు గండి పడింది. దీంతో పంట పొలాలు నీట మునిగాయి. మూసీ అధికారులు వెంటనే ఇసుక బస్తాలు వేసి గండిని పూడ్చారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో ఎన్ఎస్‌పీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండిని పూడ్చే ప్రక్రియను ప్రారంభించారు.

భారీ వర్షాలకు రాష్ట్రం అతలాకుతలమైంది. జనజీవనం అస్తవ్యస్తమైంది. వాగులు, చెరువులు పొంగిపొర్లడంతో ఊర్లు, కాలనీలు నీటమునిగాయి. రోడ్లు కోతకు గురవగా, రైల్వే ట్రాకులు కొట్టుకుపోయాయి. రాష్ట్రమంతా వర్ష బీభత్సం నెలకొనగా.. ఖమ్మం జిల్లా మాత్రం జలవిలయంతో విలవిలలాడింది. ఇండ్లపైకి ఎక్కి ప్రజలు సహాయం కోసం అర్థించడం కనిపించింది. 2,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు ప్రభుత్వం చెప్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో సహాయ చర్యల తీవ్రత అంతగా కనిపించలేదు. సర్కారు వైఫల్యంపై పలుచోట్ల ప్రజలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

గడిచిన 24 గంటల్లో వివిధ జిల్లాల్లో నమోదైన అత్యధిక వర్షపాతం వివరాలు సెంటీమీటర్లలో
మహబూబాబాద్ ఇనుగుర్తి 45.65మహబూబాబాద్ చిన్నగూడూరు 45.16మహబూబాబాద్ నర్సింహులపేట 40.58మహబూబాబాద్ నెల్లికుదురు 38.35మహబూబాబాద్ దంతాలపల్లి 35.09మహబూబాబాద్ మరిపెడ 34.42సూర్యాపేట మద్దిరాల 34.13మహబూబాబాద్ కేసముద్రం 33.76మహబూబాబాద్ కురివి 33.70ఖమ్మం తిరుమలాయపాలెం 33.02

**బీహెచ్‌ఈఎల్‌లో అత్యధిక వర్షపాతం**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు వాన దంచికొట్టింది. దీంతో శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం 8.30 గంటల వరకు బీహెచ్‌ఈఎల్‌లో అత్యధికంగా 8.53 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మలక్‌పేటలో అత్యధికంగా 4.68 సెంటీమీటర్ల వర్షం కురిసిందని టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. గ్రేటర్‌లో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు తగ్గుముఖం పట్టాయి. తీరం దాటిన వాయుగుండం 24 గంటల్లో బలహీనపడి, అల్పపీడనంగా మారే అవకాశం ఉన్నదని, దీని ప్రభావంతో గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశాలున్నట్టు అధికారులు వివరించారు.

ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం : రేపు, ఎల్లుండి కూడా రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. రేపు, ఎల్లుండి కూడా భారీ వర్షాలు పడితే వరద ముంపు మరింత పెరిగే అవకాశముంది. దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందు జాగ్రత్త చర్యలు ప్రారంభించారు. ఇప్పటికే ముందు జాగ్రత్త చర్యగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# నిరుపేదల కుటుంబానికి కవర్ అందజేసిన స్థానిక ఎస్సై చంద్రమోహన్

**భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ఆపద్బాంధవుడు ఎస్సై చంద్రమోహన్**



**అక్షర విజేత గజ్వేల్ :** జగదేవపూర్ మండల కేంద్రంలోని రెండు రోజుల నుండి ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నిరుపేదల కుటుంబానికి చెందిన గడ్డం ఉప్పలయ్య తండ్రి మల్లయ్య తన ఇల్లు ఊరవడంతో స్థానికఎస్సై చంద్రమోహన్ కు సమాచారం అందించడంతో ఆపద్బాంధవుడుగా వెంటనే స్పందించి బాధితునికి ఇంటిమీద కప్పడానికి కవర్ అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్టంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల సమయంలో ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని అన్నారు. అత్యవసరమైతేనే బయటకు వెళ్ళండని,వర్షాల వల్ల తడిసిన కరెంటు స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలు తాగకుండా జాగ్రత్తగా ఉండాలని,ఇంట్లో విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు బయటకు రాకుండా చూసుకోవాలని తెలిపారు.రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని,ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల వద్దకు వెళ్లకండని తెలిపారు. విరితో పాటుగా పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వరద తీవ్రత పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎన్టీఆర్ నగర్ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**అక్షర విజేత నర్సంపేట**రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ను సందర్శించి వరద తీవ్రతను పరిశీలించారు,అధికారులు వరద తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని,వరద ముప్పు పొంచి ఉన్నట్లయితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర ప్రజలతో మాట్లాడారు వారు సూచించిన విధంగా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని,కాలనీవాసులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు.ఎన్టీఆర్ నగర్ కు సీసీ రోడ్డు సౌకర్యం త్వరలోనే కల్పిస్తామని,కాలువలు, కల్వర్టులు వెడల్పు చేస్తామని హామీ ఇచ్చారు.వరద తీవ్రతను పరిశీలించిన వారిలో నర్సంపేట ఆర్డిఓ,ఎమ్మార్వో,మార్కెట్ కమిటీ చైర్మన్,పాలాయి శ్రీనివాస్,పాలాయి రవి,దండెం రతన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద శంకరంపేట లో విశ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అగ్నిహోత్రం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**పెద్ద శంకరంపేట కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ లో అగ్నిహోత్రంపై ప్రజలకు అవగాహన కల్పించి సామూహిక అగ్నిహోత్రం చేశారు ఈ సందర్భంగా ప్రస్తుతం ప్రపంచంలో పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని ప్రతి ఒక్కరూ తమ గృహాల్లో రోజు ఉదయం సాయంత్రం సమయంలో అగ్నిహోత్రం చేయడంతో పర్యావరణాన్ని కాపాడడంతో పాటు కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటారన్నారు అగ్నిహోత్రం చేయడం ద్వారా ఆయురారోగ్యంతో పాటు సుఖము శాంతి సమృద్ధి లభిస్తాయని అగ్నిహోత్రం అనేది ఆధునిక సమస్యలకు పరిష్కారం అగ్నిహోత్రం వల్ల సుఖము శాంతి సమృద్ధి కలుగుతాయి ప్రకృతి ప్రసాదించిన వాటిని నాశనం చేయడం వల్ల తినడానికి మంచి తిండి త్రాగడానికి స్వచ్ఛమైన నీళు కరువైనట్లే ఇప్పుడు పీల్చడానికి మంచి గాలి కూడా దొరకకుండా పోతుంది అగ్నిహోత్ర చేయడం వలన లోక కళ్యాణం జరుగుతుంది అందులో మన కళ్యాణం భాగమైన ఉంటుంది అగ్నిహోత్రం చేయడం వలన మనకు కలిగే ప్రయోజనాలు అగ్నిహోత్ర చేసే సమయంలో వెలువడి వాయువు మన పీల్చుకోవడం వల్ల మనలో ఉన్న అవయవాలు శుద్ధి అలానే ఒత్తిడి తగ్గిస్తుంది ఏకాగ్రత ఆలోచన సామర్థ్యాన్ని పెంచుతుంది పాజిటివ్ థింకింగ్ మంచి క్రమశిక్షణ అలవాటవుతుంది చెడు వ్యసనాలకు దూరం చేస్తుంది బీపీ మరియు షుగర్ ని కంట్రోల్ చేస్తుంది మన ఇంటిలోకి ఎలాంటి నెగటివ్ పవర్ ని విషవాయువులని రాకుండా చేస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో కాశిబుగ్గ రావడంతో భక్తుల ప్రత్యేక పూజలు భజనలు...

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో గర్భగుడిలో కాశీ బుగ్గ నీరు రావడంతో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కాశీ నుండి నేరుగా కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి గర్భాలయంలోకి ప్రత్యేకంగా నీరు రావడానిని కాశీబుగ్గ అని ఇక్కడి ప్రాంత భక్తుల నమ్మకం గా పేర్కొంటున్నారు..



. ఆదివారం ఉదయం కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి గర్భాలయంలో కాశిబుగ్గ రావడంతో పలు పాత్రలో నీరు నిండడంతో భక్తులకు తీర్థంగా ఇచ్చినట్లు ఆలయ పూజారి సంగప్ప తెలిపారు.. దాదాపు గత పది సంవత్సరాల క్రితం కాశిబుగ్గ వచ్చిందని ఈ సంవత్సరం శ్రావణమాసంలో కాశీబుగ్గ వచ్చిందని పూజారులు పేర్కొన్నారు.. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడంతో పాటు కీర్తనలు భజనలు చేస్తున్నారు. ఆలయంలో భక్తులందరికీ కల్హేర్ మండలానికి చెందిన గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గ్రూపు మధ్యందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పాకాల సరస్సు మత్తడిపరవాళ్ళు ఎగిసిపడుతున్నాయి

**నిలిచిపోయిన రాకపోకలు**

**బందోబస్తు నిర్వహిస్తున్న ఖానాపురం పోలీసులు**



**అక్షర విజేత ఖానాపురం** నాలుగు రోజులుగా ఎండతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుండి వరదనీరు.ఖానాపురం మండలం అశోక్ నగర్ శివారులోని పాఖాల సరస్సులోకి భారీగా చేరడంతో పాకాల సరస్సు మత్తడిపరవాళ్ళు ఎగిసిపడుతున్నాయి 31,అడుగులకు చేరిన నీటి మట్టం. మత్తడి పరవళ్ళు తొక్కుతున్న పాఖాల సరస్సు. అశోక్ నగర్ గ్రామ శివారులో ఉన్న లో కల్వర్టు బ్రిడ్జి పైనుంచి భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తున్న నీరు దీంతో కొత్తగూడ నుండి నర్సంపేట అశోక్ నగర్ కు రాకపోకలకు తీవంతరాయం ఎవరు అటువైపు వెళ్ళకుండా ఖానాపురం మండలం పోలీస్ సిబ్బంది గస్తీ కాస్తున్నారు

# గురుకుల పాఠశాలను సందర్శించిన ప్రజాప్రతినిధులు

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ నియోజకవర్గంలోనికొండభిమనపల్లి బీసీ గురుకుల



పాఠశాలలో రాత్రి పూట నిద్రిస్తున్న విద్యార్థులను ఎలుకలు కరవడంతో 14 మంది విద్యార్థులకు గాయాలు కావడంతో ఈరోజు గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి, సమస్యలలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,గుంటకండ్ల జగదీషరెడ్డి,గంగుల కమలాకర్, రాష్ట్ర నాయకులు ప్రవీణ్ కుమార్, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు ఆర్.రవీంద్ర కుమార్, డా.గాదరి కిశోర్ కుమార్, ఎన్.భాస్కర్ రావు, పెద్ది సుదర్శన్ రెడ్డి, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వరదలలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు

**ప్రయాణికులను సురక్షితంగా తరలించిన ఎమ్మెల్యే కలెక్టర్ అధికారులు**

**అక్షర విజేత నెక్కొండ**వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలంలోని వెంకటాపూర్ గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్ వరద ప్రవాహంలో సుమారు 45 మంది ప్రయణికులు చిక్కుకోగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రయాణికులను లారి సహాయంతో సురక్షిత ప్రదేశానికి తరలించి వారికి బోజన ఏర్పాటు మరియు ఒక పాఠశాలలో వారికి వసతిని దగ్గరుండి ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ మరియు ఆర్డీవో సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకి వెళ్లొద్దు అని సూచించారు,



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# మండలంలో ఎంపీడీవో పర్యటన



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ మండలం ముదిగొండ, కట్టకొమ్ముతండా, కమలాపూర్, సూర్యతండా, తాటికోలు, మంగళలోనిబావిలలో భారీ వర్షాల నేపథ్యంలో ఎంపీడీవో నీలిమ ఆదివారం పర్యటించారు. ముదిగొండ వద్ద శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలు, లూజ్ వైర్లు, కల్వర్టు తెగిపోయి, మంగళలోని బావి వద్ద వర్షపు నీరు పొంగిపొర్లుతున్న తీరును పరిశీలించారు. వాహనాలు, పశువులు, ప్రజల రాకపోకలను నియంత్రించేందుకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని పోలీసుశాఖను కోరారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సురేష్ శెట్కార్

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.**భారీ వర్షాల సమయంలో ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని,అత్యవసరమైతేనే బయటకు వెళ్ళాలని గత రెండు,మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని,మరో రెండు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ వారు తెలియజేశారని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆయన కొన్ని సూచనలు చేశారు. ప్రజలువర్షాల వల్ల తడిసిన కరెంటు స్తంభాలు,విద్యుత్ తీగలు,ఇనుప స్తంభాలు తాకకుండా జాగ్రత్తగా ఉండండి,ఇంట్లో విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి,ముఖ్యంగా పిల్లలు,వృద్దులు బయటకు రాకుండా చూసుకోవాలి,రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలు,తీగలకు దూరంగా ఉండాలని ఉదృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల వద్దకు వెళ్లకూడదు అని,శిథిలావస్థలో ఉన్న ఇళ్ళలో ఉండే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైనేజీ కాలువలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగినది.



# అనారోగ్యంతో మాజీ ఎంపీపీ శారద మృతి

**అక్షర విజేత కొండపాక** కొండపాక మండల మాజీ ఎంపీపీ అనంతుల శారద అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాదులో మృతి చెందింది. అంత్యక్రియలు మంగళవారం కొండపాకలో జరగనున్నాయి. 2002 లో గ్రామ సర్పంచిగా, 2006లో కొండపాక ఎంపీపీగా పని చేశారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తపరిచి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



# సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలి

## మెదక్ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ డిమాండ్

**అక్షరవిజేత,పాపన్నపేట**ఉద్యోగ,ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు పరిచి, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలుపరచాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జ్ లు ధరించి, భారీ వర్షం సైతం లెక్క చేయకుండా టీఎన్జీవో భవన్ లో నిరసన కార్యక్రమం చెపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో జేఏసీ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేని, కాంట్రిబ్యూట్ లేని విధంగా , 30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి ,ఉద్యోగ విరమణ అనంతరం ఎంలాటి అస్సూరెన్స్ లేకుండా ఉన్నటువంటి, షేర్ మార్కెట్ పెట్టుబడుల పై ఆధారపడిన ,స్థిరమైన పెన్షన్ లేని లోపభూయిష్టమైన ఈ అసంబద్ధమైన పెన్షన్ విధానాన్ని ,రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ ను అమలు పరచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సిపిఎస్ రద్దు, పి ఆర్ సి సాధన వంటి అంశాలపై సమిష్టిగా ఉద్యమించేటందుకు కార్యాచరణ సిద్ధం చేసుకొని ముందుకెళ్తామన్నారు. రాబోయే కాలంలో జరిపే పోరాట కార్యక్రమములో ప్రతి సిపిఎస్ ఉద్యోగి భాధ్యతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే భిక్ష కాదని,అది ఉద్యోగి హక్క అని 1982 లోనే సుప్రీం కోర్టు పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కు అని తెల్పిందని, ఉద్యోగి విరమణ అనంతరం




పెన్షనర్ ఎలాంటి గ్యారెంటీ పెన్షన్ లేక టెన్షన్ గా బ్రతకవలసి వస్తుందని , 5 సంవత్సరాలు మాత్రమే ప్రజా ప్రతినిధిగా పనిచేసిన వారికి మాత్రం పెన్షన్ ఉందని , దశాబ్ద కాలంగా సేవలు అందించిన ఉద్యోగికి మాత్రం పెన్షన్ లేదని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం మళ్ళీ కొత్తగా ఏకీకృత పెన్షన్ అనే మరో కొత్త మోసానికి సిపిఎస్, యుపిఎస్ రెండు ఉద్యోగి పాలిట శాపంగా ఉన్న పెన్షన్ విధానాలని, కేవలం మాకు పాత పెన్షన్ విధానం మాత్రమే కావాలని,ఎలాంటి చందా విధానం లేని పెన్షన్ విధానం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమం లో టీఎన్జీవో అధ్యకులు దొంతి నరేందర్, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ట్రెస్మ నాయకులు, ఉపాధ్యాయ ఉద్యోగ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు జెఎసి నాయకులు కొండల్ రెడ్డి, పద్మారావు, సుంకరి కృష్ణ, రాజగోపాల్ , సబ్బాని శ్రీనివాస్, సంగయ్య, చరణ్, సత్యనారాయణ, శివయ్య, ఎల్లం, ఎల్.మల్లారెడ్డి, యాదగిరి, గోపాల్, . షిరిగే చంద్రశేఖర్ మండల బాధ్యులు మరియు వివిధ మండలాల ,అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా సోమవారం విద్యాసంస్థలకు సెలవు

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి**జిల్లాలో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అందరి శ్రేయస్సు దృశ్య, విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు అనే ఉద్దేశంతో నేడు (అనగా) సెప్టెంబర్ 2 సోమవారం, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు



చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.భారీ వర్షాల కారణంగా ఇప్పటికే కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరికి ఏదైనా ఇబ్బందులు కలిగితే ఈ నెంబర్ ను 7995074803 సంప్రదించాలని ఆయన తెలిపారు.

# వరద ప్రవాహం దృష్ట్యా ఏడుపాయల ఆలయం మూసివేత

## రాజగోపురం వద్ద ఉత్సవమూర్తి
## వన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు
## పొంగిపొర్లుతున్న ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్ట్

**అక్షరవిజేత,పాపన్నపేట**ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కురుస్తున్న దృష్ట్యా ఏడుపాయల ఆలయం ముందు నుండి భారీగా నీరు ఉధృతంగా ప్రవహించడంతో ముందస్తుగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారి ప్రధాన ఆలయాన్ని ఆలయ అధికారులు ఆదివారం మధ్యాహ్నం మూసివేశారు. ఆలయంలోకి సైతం ఉధృతంగా నీరు వస్తుండడంతో ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు శంకర్ శర్మ ఆధ్వర్యంలో వన దుర్గాదేవికి అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి హుండీలను,క్యూలైన్ గ్రిల్స్ ను,అమ్మవారి వస్తువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి భద్రపరిచారు.అనంతరం ఏడుపాయల అమ్మవారి గర్భాలయాన్ని,ఆలయాన్ని మూసివేశారు. వనదుర్గాదేవి ప్రధాన ఆలయంలో దర్శనాలకు ఎలాంటి ప్రవేశం లేదన్నారు. ఏడుపాయలకు వచ్చే భక్తుల దర్శనార్థం తాత్కాలికంగా వన దుర్గాదేవి ఉత్సవమూర్తి ని రాజగోపురం లో ఏర్పాటు చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘణపురం వనదుర్గ



ప్రాజెక్టు పై నుండి మంజీర పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఏడుపాయల్లో మంజీర గలగల పారుతూ పొంగిపొర్లుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రాజెక్టు పై నుండి మంజీరా పరవళ్లు తొక్కుతూ నిజాంసాగర్ వైపు పరుగులిడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆలయం ముందు నుండి ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది. మంజీర పరివాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఇరిగేషన్ ,రెవిన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. ఏడు పాయలకు వచ్చే భక్తులు రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తి వన దుర్గాదేవిని దర్శించుకొని పూజలు నిర్వహించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. పొంగిపొర్లుతున్న మంజీరను పర్యాటకులు తిలకించి మంత్రముగ్ధులవుతున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర ప్రభుత్వ విప్, డాక్టర్ రామచంద్రు నాయక్.

**అక్షర విజేత మరిపెడ:-**గత రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో నియోజవర్గంలోని ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచం ద్రనాయక్ తెలిపారు. వారు మాట్లాడుతూ మున్నేరు వాగు, ఆకేరు వాగు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెరువులు, కుంటలు, వాగులు వద్దకు ప్రజలు చేపల వేటకు వెళ్ళవద్దని, పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని, వాహనదారులు వర్షం కురుస్తున్న నేపథ్యంలో రోడ్డుమీద వరద ప్రవహిస్తున్న దగ్గర జాగ్రత్త తీసుకోవాలని శిధిలా వ్యవస్థలో ఉన్న ఇంటిని ఖాళీ చేయించాలని, మంచినీరు కలుషితం కాకుండా గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబల కుండా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రాణం నష్టం జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# భారీ వర్షానికి గ్రామాలు జలమయం

## దుద్దెడ శివారులో తెగిపోయిన రోడ్డు

**అక్షర విజేత కొండపాక** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాలు జలమయమయ్యాయి. దుద్దెడ శివారులో అంకిరెడ్డిపల్లి బందారం గ్రామాలకు వెళ్లే రోడ్డు వర్షపు నీటికి తెగిపోయింది. దాంతో ఆ రెండు గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామపంచాయతీ సిబ్బంది హెచ్చరిక చేస్తూ రోడ్డుపై ఎవరు వెళ్లకుండా తాడుతో అడ్డంగా కట్టారు. వర్షపు నీటికి పంట పొలాలన్నీ మునిగిపోయాయి. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద చేర్యాల రోడ్డుపై వర్షపు నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. పలు ఇండ్ల లోకి వర్షం నీరు చేరింది. అలాగే మండలంలోని బందారం గ్రామంలోని లోతట్టు ప్రాంతంలో సుమారు 10 ఇండ్లలోకి నీరు చేరడంతో ఇబ్బందులకు గురయ్యారు. బందారం గ్రామంలో నాలుగు ఇగిండ్లు అంకిరెడ్డి పల్లెలో ఒకటి మెదినిపూర్ లో రెండు ఇండ్లు



మంగోల్ రెండు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

# ఎల్లంపల్లి నుండే నీటిని తరలిస్తున్నాం

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**అక్షరవిజేత, కరీంనగర్:**నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు కాలేశ్వరంలోని సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలకు వచ్చి చేరుతున్న వరద నీటిని దిగువకు తరలిస్తున్నామని, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వచ్చిన వరద వరద నీటిని ఎగువ ప్రాంతానికి ఎత్తిపోస్తున్నామని రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ వెల్లడించారు. ఆదివారం లోయర్ మానేరు డ్యాంను సందర్శించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు, కడెం ప్రాజెక్టు నుండి వస్తున్న నీటితో పాటు క్యాష్ మెంట్ ఏరియా నుండి వచ్చి చేరిన నీటిని నంది పంప్ హౌజు మీదుగా వరద నీటిని ఎగువ ప్రాంతాలకు ఎత్తిపోసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఎల్లంపల్లికి వరద ఉధృతి తీవ్రం కావడంతో గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు కూడా వదలాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 24 టీఎంసీల సామర్థ్యం ఉన్న లోయర్ మానేరు డ్యాంనకు 14 టీఎంసీల నీటిని తరలించడం జరిగిందన్నారు. మరోవైపున మిడ్ మానేరు ప్రాజెక్టుకు ఎల్లంపల్లి నుండి నీటిని తరలించడంతో పాటు క్యాష్ మెంటు ఏరియా నుండి కూడా వరద వచ్చి చేరుతుందని వివరించారు. దీంతో కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ వరకు నీటిని తరలిస్తున్నామని మంత్రి అన్నారు. కోదాడ వరకు కూడా నీటిని తరలించే ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. కాలేశ్వరం బ్యారేజీలతో సంబంధం లేకుండానే ఈ నీటిని ఎగువ ప్రాంతాలకు తరలిస్తున్నట్లుగా వివరించారు. ఎస్సారెస్పీ కూడా నిండినట్లయితే మరింత నీరు మానేరు నదికి రానుందని దీంతో మిగతా ప్రాంతాలకు కూడా నీటిని సరఫరా చేసే అవకాశ ఉంటుందని తెలిపారు. ప్రతి నీటి చుక్క కూడా వినియోగంలోకి తీసుకోచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేశామని తెలిపారు. రాజకీయాలు చేయడం మానుకుని వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని కాంక్షతో ఉండాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టులు కళకళలాడాలని ఆకాంక్షించాలన్నారు.

బైక్ లు వద్దు...

భారీ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా



ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఇందులో భాగంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. వరద నీరు రహదారుల పైకి వచ్చి చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని, వరద ప్రవాహం తగ్గేవరకు బైకులను రోడ్లపైకి అనుమతించకూడదని అధికారులను ఆదేశించామన్నారు. హైదరాబాదు నగరంలో 141 చోట్ల వాటర్ లాగింగ్స్ పాయింట్స్ గుర్తించామని అక్కడ నీటిని నిలుపు చేసేందుకు అనువైన విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. అదేవిధంగా జిల్లాలో కూడా లో లెవెల్ కాజ్ వేలను గుర్తించి అక్కడ హై లెవల్ వంతెనలను నిర్మించేందుకు అనువైన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ప్రజలు కూడా వర్షాలు తగ్గేవరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని కోరారు. భారీ వర్షాలు ఏకధాటిగా పడడం లేదని కొంత గ్యాప్ ఇచ్చిన తరువాత వర్షాలు కురుస్తుండడం వలన ఇబ్బందులు ఎదురు కావడం లేదన్నారు. అత్యవసర సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళల్లో అందుబాటులో ఉంటారని మంత్రి వివరించారు. పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు కూడా తమవంతుగా సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ పోలీస్ అన్న.

## సహాయక చర్యల్లో ట్రాఫిక్, మున్సిపల్ సిబ్బంది

**అక్షరవిజేత, కరీంనగర్:**జిల్లావ్యాప్తంగా రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. కరీంనగర్ పట్టణంలో కురిసిన వానలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆర్టీసీ వర్క్ షాప్ నుండి వి.పార్క్ ప్రాంతం లో రోడ్లపైకి వరద నీరు రోడ్డున పైకి చేరి ప్రయాణికుల రాక పోకలకు ఇబ్బందులు కలుగడంతో ట్రాఫిక్ సీఐ పర్శ రమేష్ ఆధ్వర్యంలో దాదాపు 2 గంటలు శ్రమించి రోడ్డు పై నిలిచిన నీటిని కచ్చా నాలా కొట్టి నీటిని దిగువకు పంపారు... రోడ్డుపై నిలిచిన నీరు క్లియర్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్ పోలీసులు రోడ్లపై పడ్డ కష్టం అంతా ఇంతా కాదు గోతులు పడితే పూడ్చేశారు. రోడ్డుపై నీళ్లు నిలిస్తే తలో చెయ్యేసి నీళ్లు వెళ్లిపోయే విధంగా గుణపం, పారా పట్టుకుని పని చేశారు. చలాన్లు రాయడమే తమ పని కాదంటూ పోలీసులు నగరంలో ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చాలా చోట్ల ఆగి ఉన్న నీటిని క్లియర్ చేశారు. ట్రాఫిక్ పోలీసుల పనితీరును చూసి నగర ప్రజలు శభాష్ పోలీస్ అన్న అంటూ వెళ్లిపోతున్నారు. రాత్రనక పగలనక రోడ్ సేఫ్టీ చూస్తూ ట్రాఫిక్ సిబ్బంది సహాయక చర్యల్లో మునిగిపోయారు. గవర్నమెంట్ సర్వెంట్స్ అంటే సాధారణంగా





ప్రజల్లో ఉండే ఆలోచనలను పక్కన పెట్టేసేలా మేమంటే ఇదీ అని నిరూపించారు.

వర్షంలోనే విధులు నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది

కరీంనగర్ లో వైపు కుండపోత వర్షం మరో వైపు ఎగువన కురిసిన వర్షాలకు వరద రావడంతో కరీంనగర్ లోతట్టు ప్రాంతాల తో పాటు చాలా చోట్ల కాలనీలన్ని జలమయమయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎటు చూసిన వరదనీరే అన్నట్టు తయారైంది పరిస్థితి. ఈ పరిస్థితుల్లో శనివారం రాత్రి నుండి బురదనీటిలో మున్సిపల్ సిబ్బంది వర్షంలో విధులు నిర్వహిస్తున్నారు. చాలా చోట్ల ప్లాస్టిక్ వ్యర్థలతో పాటు, కొబ్బరి బొండాలు మురికి కాల్వల్లో వేయడంతో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ లో చాలా చోట్ల చాంబర్ల నుండి మురికి నీరు పైకి చేరి ఇండ్లలోకి చేరింది. ప్రధాన కాల్వలు చెత్తాచెదారంతో మూసుకుపోవడంతో మున్సిపల్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మురుగు నీరు, బురద ఇవేమీ పట్టించుకోకుండా నిరంతరం క్లీనింగ్ పనిలోనే ఉన్నారు. సమాచారం అందడమే ఆలస్యం వీలైనంత వరకు తమ సేవలను అందించారు. డ్రైనేజీలను పరిశీలిస్తూ నిలిచిన నీటిని బయటకు పంపే మార్గాలు వెతుకుతూ ఎక్కడ ఏ చిన్న అడ్డం ఉన్నా తొలగిస్తూ నిమిషం ఖాళీ లేకుండా పని చేశారు. ఫోన్ చేస్తే తక్షణం సర్వీస్ కు అటెండ్ అవుతూ తమ నిబద్ధతను చూపుతున్నారు.

# బస్సును ఢీ కొన్న కారు ముగ్గురికి గాయాలు



**అక్షర విజేత కొండపాక** కొండపాక శివారులో రాజీవ్ రహదారిపై ఆదివారం ఆర్టీసీ బస్సును కారు ఢీ కొట్టిన సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన పలువురు కొండపోచమ్మ దేవాలయానికి కారులో వెళ్తున్న క్రమంలో ముందుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను ఢీ కొట్టింది. దాంతో కారులో ప్రయాణం చేస్తున్న నాగరాజు, నర్సింలు, లక్ష్మన్ లకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న టోల్ గేట్ అంబులెన్స్ సిబ్బంది అమ్ముల పరశురాములు, రాకేష్ చేరుకొని వారికి ప్రథమ చికిత్సచేసి సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# నేడు ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

## విద్యాసంస్థలకు సెలవు.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.**నేడే భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇదివరకే జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు రేపు సెలవు ప్రకటించినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఇండలని కోరారు.హెచ్చరికల కారణంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించడం తో పాటు చెరువుల దగ్గర చేపల వేటకు ఎవరూ వెళ్లవద్దని కలెక్టర్ తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే కంట్రోల్ రూమ్ 6305646600 నెంబర్ ను సంప్రదించగలనీ కోరారు.

# మర్పడగ క్షేత్రంలో మల్లన్నకు అన్నపూజ

అక్షర విజేత కొండపాక

కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మాస శివరాత్రిని పురస్కరించుకుని సంతాన మల్లికార్జున స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించారు.ఉదయం 6.30 గంటలకు క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా విజయదుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం లఘున్యాస పూర్వకంగా సంతాన మల్లికార్జున స్వామికి అన్నాభిషేకం నిర్వహించారు అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు గట్టు విఠల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు



అక్షర విజేత

## అశ్విని ని మింగేసిన ఆకేరు వాగు



అక్షర విజేత మరిపెడ:-మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం బ్రిడ్జ్ వద్ద కారు ఆకేరులో పడిపోయిన సంఘటనను, కారుతో పాటు, తండ్రి,కూతురు గల్లంతు కావడం విషాదం చోటుచేసుకుంది ఉజ్వల భవిష్యత్ ఉన్న ఉన్నత విద్యావంతురాలు కుమారి నూనావత్ అశ్విని ని ఆకేరు మింగేసింది.ఆకేరు పక్కన కొంత దూరంలో ఉన్న పామాయిల్ తోటలో అశ్విని మృత దేహం కనిపించింది మృతదేహాన్ని పోలీసులు వెంటనే తీసుకొచ్చారు

కారు ఆనవాళ్లు కూడా ఏటి ప్రవాహంలో కనిపిస్తున్నాయి. వరద ఉధృతంగా ప్రవహించడంతో కారును తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు తండ్రి మోతిలాల్ ఆచూకి మాత్రం ప్రస్తుతానికి లభ్యంకాలేదు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ చెన్నయ్య సీరోల్ ఎస్సై తదితరులు ఆపరేషన్ స్వయంగా దగ్గరుండి చేశారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా



అక్షర విజేత ,శివంపేట.గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో శివంపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శివంపేట మండల సంఘ సేవకులు, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవసరమైతేనే తప్ప బయటకు వెళ్లకూడదని, విద్యుత్ కు సంబంధించిన ఏ వస్తువులను కూడా ముట్ట రాదని, మరియు చెరువులు కుంటల వద్దకు చేపల వేటకు వెళ్లకూడదని శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్, డాక్టర్ రామచంద్రు నాయక్.



అక్షర విజేత మరిపెడ:-గత రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో నియోజవర్గంలోని ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ తెలిపారు. వారు మాట్లాడుతూ మున్నేరు వాగు, ఆకేరు వాగు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెరువులు, కుంటలు, వాగులు వద్దకు ప్రజలు చేపల వేటకు వెళ్ళవద్దని, పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని, వాహనదారులు వర్షం కురుస్తున్న నేపథ్యంలో రోడ్డుమీద వరద ప్రవహిస్తున్న దగ్గర జాగ్రత్త తీసుకోవాలని శిధిలా వ్యవస్థలో ఉన్న ఇంటిని ఖాళీ చేయించాలని, మంచినీరు కలుషితం కాకుండా గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబల కుండా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రాణం నష్టం జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

# పాకాల సరస్సులోకి భారీగా చేరిన వర్షపు నీరు

మత్తడి పోస్తున్న పాకాల సరస్సు

ప్రజలకు ఖానాపూర్ ఎస్ఐ సూచనలు




అక్షర విజేత నర్సంపేట/గత నాలుగు రోజులుగా ఎండతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుండి వరదనీరు ఖానాపురం మండలం అశోక్ నగర్ శివారులోని పాఖాల సరస్సులోకి నీరు భారీగా చేరడంతో పాకాల సరస్సు మత్తడిపరవాళ్ళు ఎగిసిపడుతున్నాయిఅశోక్ నగర్ గ్రామ శివారులో ఉన్న లోకల్వర్టు బ్రిడ్జి పైనుంచి భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తుండంతో దీంతో కొత్తగూడ నుండి నర్సంపేట అశోక్ నగర్ కు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అటువైపు వెళ్ళకుండా ఖానాపురం మండలం ఎస్ఐ, సిహెచ్,రఘుపతి వారి ఆదేశాలు మేరకు పోలీస్ సిబ్బంది భార్గెట్లు ఏర్పాటు చేసి గస్తీ కాస్తున్నారు గ్రామస్తులు వాహనదారులు గమనించగలరు.నీటితో చెలగాటాలు ఆడకూడదు మీ ప్రాణాలు విలువైనవి రాబోవు 24 గంటలలో భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖానాపూర్ ఎస్సై సిహెచ్ రఘుపతి ప్రజలకు సూచించారు

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

-ఎమ్మెల్యే రామారావు పటేల్

- నిర్మల్ జిల్లా మరియు నియోజకవర్గ స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.గత 24 గంటలుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రజలను కోరారు.అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్కరు విధులకు గైర్హజరు కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యంగా వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు వచ్చే ప్రాంతాలను గుర్తించడంతో పాటు.. విద్యుత్ సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసకోవాలని, స్తంభాలకు విద్యుత్ సరఫరా జరగకుండా ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. భైంసా లో మున్సిపల్ సిబ్బంది వీధివీధిలో అలెర్ట్ గా ఉండి మ్యాన్ హెూల్స్ అడ్డంకులను తొలగించి వర్షపునీరు వెళ్లేలా చూడాలని చెప్పారు. కూలిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలను తక్షణం ఖాళీ చేయించాలని.. ఇవే కాకుండా.. గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టడంతోపాటు, అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ లను చేపట్టాలని తెలిపారు. అంతేకాదు, వైద్య బృందాలను అప్రమత్తం చేయాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగు మందులను సిద్ధంగా ఉంచాలని వైద్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అత్యవసరం అయితే తప్పా ఇళ్లు విడిచి బయటకు రారాదని.. ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఉంటే అధికారులకు గానీ లేదా తనకు గాని ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ఆర్డిఓ కార్యాలయం తో పాటు, ఎమ్మార్వో, ట్రాన్స్ కో, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్, పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ప్రాణహాని, ఆస్తి నష్టం జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పనిచేయాలని అధికారులకు దిశానిర్ధేశం చేశారు. పోలీస్ రెవెన్యూ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని .. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా కల్పించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

కార్యస్థానాలలో అందుబాటులో ఉండాలని

అధికారులకు కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు.



అక్షరవిజేత, కరీంనగర్:రానున్న రెండు రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన దృష్ట్యా, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. రాగాల 48 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, వాగులు, కుంటల్లోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా చెరువులకు గండ్లు పడకుండా నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, తదనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా కార్యస్థానాల్లో ఉంటూ పరిస్థితులను నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చూడాలన్నారు. ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా వర్షాల వల్ల ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సమాచారం అందించేలా సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో సమర్థవంతంగా పని చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద బస్సులు జాగ్రత్తగా నడిపేలా ఆర్టీసీ డ్రైవర్లను అప్రమత్తం చేయాలని సూచించారు. అవసరమైతే వరద ప్రవాహం ఏర్పడే ప్రాంతాల మీదుగా వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో డ్రైనేజీలు, మ్యాన్ హెూల్స్ కూరుకుపోయి వర్షపు జలాలు ఎక్కడికక్కడ నిలిచిపోయే అవకాశాలు ఉన్నందున, ముందస్తుగానే వాటిని శుభ్రం చేయించాలని ఆదేశించారు కార్యాలయాల్లో అందుబాటులో ఏదైనా సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. ఏ చిన్న నిర్లక్ష్యానికి సైతం తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. చెరువులు, నదులలో వెళ్లకుండా విద్యార్థులు, యువకులు ఈత సరదా కోసం చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా నిలువరించాలని కలెక్టర్ సూచించారు.

కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలకు సంబంధించి బాధితులు కంట్రోల్ రూమ్ లోని టోల్ ఫ్రీ నెంబర్.౦91 878 299 7247 తో బాటు వాట్సాప్ నెంబర్ ను 91 81251 84683ను సంప్రదించవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. బాధితులకు అండగా ఉండేందుకు కంట్రోల్ రూమ్ లో సిబ్బంది 24గంటల పాటు అందుబాటులో ఉంటారని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# మోసపూరితమైన ఆన్లైన్ కాయిన్ వ్యాపారం పై కొరడా ఝులిపించిన నిర్మల్ పోలీసులు.

ముఠా ని అదుపులోకి తీసుకున్నా జిల్లా పోలీసులు.

ఈ ముఠా లో ఎక్సైజ్ ఎస్సై, ఒక ఉపాధ్యాయుడు.

ఏ ఆర్ కానిస్టేబుల్.

క్రిప్టో కరెన్సీ,బిట్ కాయిన్ పేర్లతో ~

ఎట్టుబడి పెట్టిస్తూ ప్రజలను మోసాలకు పాల్పడుతున్న

ముఠా గుట్టు రట్టు చేసిన... నిర్మల్ జిల్లా పోలీసులు

చట్ట వ్యతిరేక పనులు చేస్తే ఎవరిని

ఉపేక్షించేది లేదు జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల.




అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పుడున్న టెక్నాలజీతో ప్రజలను ఏదో ఆశ చూపించి మోసాలు చేస్తున్నారు కష్టపడ కుండాడబ్బులు సంపాదించాలని దురాశ తో కొంత మంది కలసి ప్రభుత్వ ఉద్యోగాలు చేసే వాళ్ళని, వ్యాపారాలు చేసే వాళ్ళని వారితో పాటు మద్య తరగతి వారిని ఏదో ఒక రకంగా ఆశ చూపి బురిడి కొట్టించి వారందరినీ ఆన్లైన్ కాయిన్ వ్యాపారం గురించి తెలియపరచి వారితో డబ్బులు కట్టిస్తున్నారు.జిల్లాలో కడెం నుండి ప్రారంబించి ఇలా అన్ని జిల్లాల ప్రాంతాల ప్రజలను మోసాలు చేయడమే వీరి పని.కొన్ని రోజుల తర్వాత ఈ క్రిప్టో కాయిన్ మోసపూరితమని తెలవడంతో ప్రజలు పోలీసులను ఆశ్రయించారు.నిర్మల్ పోలీస్ మీ పోలీస్ లో బాగంగా ఇట్టి విషయాన్ని జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల తెలుసుకుని బైంసా ఎఎస్పి అవినాష్ కుమార్. నేతృత్వంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేశారు. అయితే విరు ప్రత్యేక బృందాలుగా విడిపోయి వారిని పట్టుకోవడం జరిగిందని అన్నారు. మొదట గా 1)సల్ల రాజ్ కుమార్. నవాబ్ పేట్ కడెం మండల నివాసినీ పట్టుకునీ విచారించగా. మొత్తం నేరం ఒప్పుకున్నాడని. వివరించారు తరువాత 2) సాయి కిరణ్.3) రెండేళ్ల నరేష్.ఓ సి సి. ఎస్ జి టి ఉపాధ్యాయుడు. గంగాపూర్ కడెం మండలం. నివాసం ప్రియదర్శిని నగర్ నిర్మల్. 4) గంగాధర్ ఓసిసి. ఎక్సైజ్ ఎస్సై. మరియు 5) మహేష్ ఓసిసి ఏ ఆర్ పోలీస్ కానిస్టేబుల్. వీళ్ళందర్నీ తీసుకు వచ్చి విచారణ మొదలు పెట్టాగా సల్లా రాజ్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం.యూనిట్ కాయిన్/యు -బీట్ కాయిన్.అనే ఆన్లైన్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టండి మీకు డాలర్ ల రూపంలో మీకు వస్తాయి లేకుంటే మాది పూచీకత్తు అంటూ మరియు 500 రోజులలో (ఏడాదిన్నర) 5 నుండి 10 రెట్లు పెంచుకునే అవకాశం ! కనీస కొనుగోలు :- 50%వి% (5,000/-). గరిష్ట కొనుగోలు :- 10,000%వి% (10 లక్షలు). నాన్ వర్కింగ్ ఇన్ కం :- స్టేకింగ్ బోనస్ రోజుకు 0.5% అంటే నెలకు 15% (500 రోజులు). వర్కింగ్ ఇన్ కం :- రిఫరల్ బోనస్ 1% - 100%. లెవెల్ బోనస్ 1 - 50 లెవెల్స్. లీడర్ షిప్ బోనస్ :- 1లి - 7లి 10 సిఆర్. ఇది కంపెనీ కాదు. ఉద్యోగం కాదు. వ్యాపారం కాదు. పెట్టుబడి కాదు.మీరు ఎంత మంది ని జాయిన్ చెపిస్తే మీకు అంతా లాభాలు వస్తుందని పెద్ద పెద్ద ఆశలు చూపించి వారందరిని మభ్యపెట్టి ఈ వ్యాపారంలో చాలా మంది ఉద్యోగస్తుల్ని చిన్న, మధ్య తరగతి వారిచే పెట్టుబడి పెట్టించి నెలకి కొంత సొమ్ము వారికి చెల్లిస్తూ విస్తరించారు.ఇట్టి వ్యాపారానికి ఎటువంటి గుర్తింపు లేదు. బాధితుల పై ఈ పథకం ప్రభావం తీవ్రంగా ఉంది. అమాయకుల నుంచి వసూలు చేసిన సొమ్ము దుర్వినియోగం అవుతోంది, అక్రమార్కులు చేసిన తప్పుడు వాగ్దానాలను నమ్మి ఆర్థికంగా నష్టపోతున్నారు.ఈ వ్యాపారం వెబపోర్టల్ పనిచేయక పోతే ముందుగా జాయిన్ అయిన వారు లభ్యపడతారని కానీ ఎక్కువ శాతం కొత్తగా పెట్టుబడి పెట్టిన వారు నష్టపోతున్నారు. ముందుగా జాయిన్ అయిన వారికి మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఈ వ్యాపారం రూపొందించబడింది.

వీరు మొదటగా ఒకరిని జాయిన్ చేపించిన తర్వాత ఇంకొకరితో ఒత్తిడి తీసుక వస్తారు.మళ్లీ కొత్త వారిని జాయిన్ చేపిస్తారు. వీళ్లను సల్ల రాజ్ కుమార్ మేటమాక్స్ లో ఖాతాను సృష్టించి,మరియు ఆ తర్వాత యు బీట్ క్రిప్టోలో ఖాతాను తెరిచాడు. ప్రారంభ పెట్టుబడి 500 రోజుల వరకు లాక్ చేయబడిందని, ఆ తర్వాత పెట్టుబడి పెట్టిన డబ్బు రెట్టింపు అవుతుందని చెబుతాడు. అయితే, అతను కనీసం 53,000 (సుమారు ?2,52,000) పెట్టుబడితో ఐదుగురి ని చేర్చినట్లయితే, అతను నిర్ణీత కమీషన్ రేటుతో రోజువారీ ఆదాయాన్ని పొందడం పొందుతారు. ఇదే కాక ఇంకొక బిజినెస్ లో కొత్త చెరికలు గొలుసు కట్టు లో గొలుసు పెరిగేకొద్దీ, కమీషన్ కూడా పెరుగుతుంది, పెట్టుబడి పెట్టిన డబ్బు విలువ మూడు రెట్లు పెరుగుతుందని వాగ్దానం చేస్తారు. లాభదాయకమైన ఒప్పందాలను అందించడం మరియు తప్పుడు వాగ్దానాలు చేయడం

ద్వారా ఒక వ్యక్తిని స్కీమ్‌లో చేర్చవచ్చని సల్ల రాజ్ కుమార్ వాళ్లని నమ్మిస్తాడు.నిర్మల్ జిల్లాలో యు బీట్ అనే కరెన్సీ నెట్వర్క్ తో పాటు ఇతర వ్యక్తులను ఈ పథకానికి జాయిన్ చేస్తున్నట్లు తెలిపాడు. దీనికంతా ఇతను బాధ్యత వహించినట్లు విచారణ లో అంగీకరించాడు.ఇతను సి కిరణ్ ని గుర్తించి యుబిట్ నెట్వర్క్. ను విస్తరించడంలో సాయికృష్ణ తో పాటు నరేష్, మహేష్, మరియు గంగాధర్ కీలకంగా ఉన్నారు, వీరందరూ ఒకరి తరువాత ఒకరు వ్యాపార లో చేరారు, తప్పుడు వాగ్దానాలతో వ్యక్తులను చేర్పించారు మరియు వారి డబ్బును ఎలా మోసం చేసారు అనే వివరాలను వివరించారు. 1 లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే 0.5% అంటే 500 రూపాయలు ఇస్తానని చెప్పి అమాయక ప్రజలను నమ్మించి యు బీట్ క్రిప్టో లో పెట్టుబడి పెట్టమని నమ్మించి సల్ల రాజ్ కుమార్ మరియు మహేష్, గంగాధర్‌తో కలిసి గతంలో స్కూల్‌మేట్ అయిన సాయి కృష్ణ తో కుట్ర పన్నారని ఇతను ఒప్పుకున్నాడని ఎస్పి అన్నారు. డబ్బు సంపాదించడం కోసం మరికొంతమంది అమాయక వ్యక్తులతో వాట్సాప్ గ్రూప్‌ని సృష్టించారు. ఈ సమాచారాన్ని గ్రూప్ లో చెరవేస్తూ అందరినీ ఆశ చూపిస్తూ చాలా పెద్ద ఎత్తున ప్రజలందరిని మోసం చేసి జాయిన్ చేపిస్తారు. ఇప్పటికైనా జిల్లా వాసులు ఇలాంటి మోసపూరితమైన బిజినెస్లకు మీరు కష్టపడి సంపాదించిన డబ్బులు ఇలాంటి ఆన్లైన్ బిజినెస్లకు పెట్టుకోవద్దని, మీ కుటుంబాలను రోడ్డు పాలు చేసుకోవద్దని, ఇలాంటివారు మళ్లీ ఎవరైనా మీ దృష్టికి వస్తే మాకు (పోలీసులకు) సమాచారం ఇవ్వండి అని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు.ఈ కేసుని విచారించిటంలో ప్రతిభ చూపించినటువంటి అవినాష్ కుమార్ ఏఎస్పీ ని మరియు డిఎస్పి గంగారెడ్డి నిర్మల్ వారితోపాటు నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ , ఎస్సైలు సాయి కృష్ణ, ఎం రవి, రవీందర్ మరియు కానిస్టేబుల్.తిరుపతి,గణేష్,షౌకత్,సతీష్ లను ఎస్పీ ప్రశంసించారు.

# వరద తీవ్రత పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఎన్టీఆర్ నగర్ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

అక్షర విజేత నర్సంపేట /రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ను సందర్శించి వరద తీవ్రతను పరిశీలించారు,అధికారులు వరద తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని,వరద ముప్పు పొంచి ఉన్నట్లయితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర ప్రజలతో మాట్లాడారు వారు సూచించిన విధంగా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని,కాలనీవాసులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసనిచ్చారు.ఎన్టీఆర్ నగర్ కు సీసీ రోడ్డు సౌకర్యం త్వరలోనే కల్పిస్తామని,కాలువలు, కల్వర్టులు వెడల్పు చేస్తామని హామీ ఇచ్చారు.వరద తీవ్రతను పరిశీలించిన వారిలో నర్సంపేట ఆర్డిఓ,ఎమ్మార్వో,మార్కెట్ కమిటీ చైర్మన్,పాలాయి శ్రీనివాస్,పాలాయి రవి,దండెం రతన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి



అక్షర విజేత నంగునూర్,,:- భారీ వర్షాలు వస్తా నేపథ్యంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నంగునూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వాగులు వంకలు చెరువులు కుంటలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఖాతా, ఘనపూర్, అక్కెనపల్లి,బద్దిపడగా వాగు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు సాధ్యమైనంతవరకు బయటకు రావద్దని అన్నారు నంగునూర్ మండలంలోని గ్రామాల్లోని చెరువులు అలుగు పారుతున్నవున్నాహి కాబట్టీ చిన్న పిల్లలు , ప్రజలు చెరువు పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు

# తోటి ఫోటోగ్రాఫర్‌కు ఆర్థికసాయం



అక్షర విజేత మందమర్రి మందమర్రి ఫోటో,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు. తార్లపల్లి రమేష్ కు ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో.కుడి చెయ్ విరిగింది. ఆరు నెలల నుండి పనిచేసుకోలేని పరిస్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకుని ఈరోజు వాళ్ళ ఇంటికి వెళ్లి పరామర్శించి తక్షణ సహాయం కింద 5000 రూపాయలు రమేష్ కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి. ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్. కోశాధికారి బద్రి సతీష్ ఉపాధ్యక్షులు లక్కీ రెడ్డి అనిధర్ రెడ్డి సాయిపవన్ కార్యదర్శులు . పసుల రవి.కందుకూరి శ్రీకాంత్.కేశనవేణి హరికృష్ణ బదవత్ కృష్ణ నక్క తిరుపతి సంభోద్ మనోజ్. మేడి స్వామి తదితరులు పాల్గొన్నారు

# శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షులుగా నార్లపురం లక్ష్మయ్య

అక్షర విజేత నంగునూరు :- నంగునూరు మండలం



నర్మెట్ట గ్రామంలో శాలివాహన కుమ్మరి సంఘాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సంఘం అధ్యక్షులుగా నార్లాపురం లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షులుగా చిన్న పోశయ్య, ఉపాధ్యక్షులుగా చిన్న లక్ష్మయ్య, కార్యదర్శిగా నాగేశ్వర్, సహాయ కార్యదర్శిగా భాను క్యాషియర్ గా నార్లపురం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా అంజయ్య, తిరుపతి శేఖర్ ,యాదయ్య, కృష్ణ మైపాల్ బాలరాజు, కృష్ణ, ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

రూరల్ సీఐ శీను



అక్షర విజేత నంగునూరు: నంగునూరు మండలంలోని రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాగులు కుంటలు చెక్ డ్యాంలను రూరల్ సీఐ రాజగోపాల్పేట ఎస్సై ఎండి ఆసిఫ్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించి మాట్లాడుతూ ఖాతా వాగు రోడ్డుపై పొంగుతున్నది కావున జాలపల్లి నుండి ఖాతా, మరియు ఖాతా నుండి జాలపల్లి వెళ్లే రోడ్డును స్టాపర్స్ తో బ్లాక్ చేయడం జరిగింది. మండల ప్రజలకు మరియుజాలపల్లి,ఖాతాగ్రామస్తులు వాహనదారులు ఎవరు కూడా ఆ రోడ్లో వెళ్ళవద్దని సూచించారు. దర్గపల్లి నుండి సికిందలాపూర్ వాగురోడ్డుమీదనుండిప్రవహిస్తున్నందున ఆ రోడ్డు కూడా స్టాపర్స్ తో బ్లాక్ చేయడం జరిగింది దర్గపల్లి సికిందలాపూర్ గ్రామస్తులు ప్రజలు వాహనదారులు అటువైపు ప్రయాణించవద్దని అన్నారు రాబోవు 24 గంటలు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కూలిన ఇంటిని పరిశీలించిన సీఐ,ఎస్సై.



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వర్షాలకు కూలి పోయిన యాస చెన్నయ్య ఇంటిని ఆమనగల్ సీఐ ప్రమోద్ కుమార్,తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్,కానిస్టేబుల్ నిరంజన్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ తదితరులు కలిసి పరిశీలించామని తెలిపారు.ఇందులో భాగంగా గ్రామంలో పాక్షికంగా వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లలో ఉన్న వారికి కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పడం జరిగిందని సీఐ మీడియాకు తెలిపారు...

## మృతుల కుటుంబాలను పరామర్శించినమాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.

.అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:



ఇటీవల మరణించిన గణపురం మండల యూత్ నాయకులు,గండ్ర అభిమాని గాజర్ల రాజు (చింటూ) తండ్రి కీ.శే గాజర్ల రఘుపతి గౌడ్ మరణించగా వారి కుటుంబ సభ్యులను,భూపాలపల్లి మున్సిపాలిటీ కాసీంపల్లి వాస్తవ్యులు గండ్ర వీరాభిమాని, అర్బన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధం రాకేష్ పటేల్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు కాసీంపల్లి వాస్తవ్యులు పులి వేణు సోదరుడు పులి శ్రీనివాస్ మరణించగా వారి పార్థీవ దేహాన్ని పోస్టుమార్టం కొరకు 100 పడకల ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడికి వెళ్ళి వారి పార్థీవ దేహం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.వారి వెంట కౌన్సిలర్స్ కొత్త హరిబాబు, యం.తిరుపతి, టిబిజికేఏస్ నాయకులు బడితల సమ్మయ్య,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బండారు రవి, రాజేందర్,యూత్ నాయకులు పొలవేని అశోక్, యుగేంద్ర చారీ, రాజ్ కుమార్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు అడిగితే అరెస్టులు చేస్తారా

పాలమకుల కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు




అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి వెళ్తే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు అఖిల భారత విద్యార్థి సమైక్య.నిన్న పాలమాకుల కస్తూర్బా విద్యార్థులపై కండ్లల్లో కారం కొట్టిన సంఘటనపై శనివారం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు అఖిల భారత విద్యార్థి నాయకులు సందర్శించారు.ఇందులో భాగంగా విద్యార్థులను కలవనీయకుండా గేట్ కు తాళం వేసి,మాట్లాడానికి అవకాశం ఇవ్వకపోవడం అన్యాయమని మండిపడ్డారు.అన్నంలో పురుగులు వస్తున్నాయని చెబితే మిమ్మల్ని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాలమాకుల కస్తూర్బా విద్యార్థులు నిన్న రాష్ట్రవ్యాప్తంగా సంచాలనం సృష్టించిన పాలమాకుల కస్తూర్బా పాఠశాల విద్యార్థులను శనివారం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు సందర్శించారు ఇందులో భాగంగా కస్తూర్బా పాఠశాల విద్యార్థులు వారి ముందు తమ గోడు వెళ్ళబోసుకొని వెక్కివెక్కి మరి ఏడ్చారు.అంతేకాకుండా రోజు ఐదు లీటర్ల పాలు పక్కన పెట్టుకొని రోజంతా ఉపాధ్యాయులు చాయ్ తాగుతారని బాలికలు చెబుతున్నారు అంతేకాదు ఉపాధ్యాయులు సమయానికి రాకుండా 12 గంటలకు వచ్చి మళ్ళీ సమయం కాకముందుకు వెళ్లిపోతారని తెలిపారు.తాము పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తమ పట్ల ఉపాధ్యాయుడు వ్యవహరిస్తున్న తీరు గురించి విద్యార్థులు పూర్తిగా వివరించారు తమకు మంచినీళ్లు సరిగా ఇవ్వడం లేదని మంచి ఆహారం కూడా పెట్టడం లేదని తమకు సైన్స్ ల్యాబ్ లేదని షూస్ బట్టలు కూడా సరిగా ఇవ్వడం లేదని విన్నపించారు అంతేకాకుండా ఉపాధ్యాయులు వారు మంచి భోజనం చేసుకొని తింటున్నారు కానీ మేము అడిగితే మీ ఇంటి నుంచి తీసుకొచ్చి తినండి అని అంటున్నారు అలాగే ఉపాధ్యాయులు భరోసా ఇవ్వాల్సిన ఉపాధ్యాయులే 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ చూస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు.ఇది ఎక్కడి రాజ్యమని తల్లిదండ్రులు ఆవేదన చేస్తున్నారు.చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే చెప్పలేని పదజలంతో బూతులతో తిడుతున్నారు అని అన్నారు.ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి శివ షాద్నగర్ డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ,,,విద్యార్థులపై ఇష్టానురాజ్యాంగ వ్యవహరిస్తే ఊరుకోమని హెచ్చరించారు.విద్యార్థుల పట్ల ఇష్టనురాజ్యాంగ ప్రవర్తించిన వారిపై వెంటనే ప్రభుత్వం వారిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల పట్ల వారి సమస్యలను తెలుసుకుందామంటే విద్యార్థులకు రూములలో వేసి లాక్ చేస్తున్నారు.మీరు బయటకు వెళ్లి ఏమైనా చెప్తే మీకు టీసీ ఇచ్చేస్తామని బెదిరిస్తున్నారన్నారు.ఇదెక్కడి చదవు ఇదెక్కడి న్యాయమని విద్యార్థి నాయకులు ప్రశ్నిస్తున్నారు .? విద్యార్థుల పట్ల కులభేద వివక్షతో మాట్లాడుతున్నారు విద్యార్థులను బెదిరిస్తూ ఉన్నారు. విద్యార్థులు ఏమైనా సమస్య బయటకు చెప్తే వారికి లాటికి నూనె రాసి మరి కొడుతున్నారు.పేద విద్యార్థులు చదువుకోవడమే తప్పా అంటూ ప్రశ్నిస్తూ ఉన్నారు.తల్లిదండ్రులు కాబట్టి వెంటనే ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఇష్టను రాజ్యాంగ ప్రవర్తించిన వారిపై వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు విద్యార్థులు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు.లేనియెడలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సంతోష్,నాయక్,నరేష్,ఆమెర్,రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు...

# మున్సిపల్ చైర్మన్ జర ఇటు చుడండి.

వర్షం వచ్చినప్పుడల్లా ఇబ్బందులు తప్పడం లేదు.

గోల్డెన్ పార్కు ప్రజల ఆందోళన

10వ వార్డు గోల్డెన్ పార్కు ప్రజల ఆవేదన



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:వర్షం వచ్చినప్పుడల్లా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి మా ఇంటి చుట్టు నీరు చేరుతుంది అయినా మమ్మల్ని పట్టించుకునే నాధులే కరువయ్యారని షాద్ నగర్ పట్టణంలోని పదవ వార్డు గోల్డెన్ పార్క్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ నరేందర్ సంఘటన స్థలానికి వచ్చి తమ సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ వచ్చి తమ సమస్య చూశారని చైర్మన్ కూడా ఇక్కడికి రావాలని డిమాండ్ చేస్తున్నారు.కాలనీలో ఇళ్ల మధ్య నీరు చేరి మడుగులా మారిందని, ఇళ్లలోకి పాములు పురుగులు వస్తున్నాయని,ఈ సమస్య వల్ల రాకపోకలు ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు.కాలనీకి చెందిన నరసింహ పాషా ఖలీల్ శివ మహేష్ శ్రీశైలం అన్వర్ మహేందర్ తదితరులు మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఇక్కడికి రావాలని డిమాండ్ చేశారు. బొబ్బిలి చెరువును పరిశీలిస్తున్న చైర్మన్ నరేందర్ తమ కాలనీలో సమస్య ఏర్పడితే ఎందుకు రాడని ఇక్కడ తమ సమస్యలు ఎందుకు పట్టించుకోరని వారు ప్రశ్నిస్తున్నారు..యుద్ధ ప్రతిపాదికన తమ సమస్యను నెరవేర్చాలని వారు కోరుతున్నారు...

# వర్షానికి కూలిన ఇల్లు...పరిశీలించిన ఎంపిడివో,ఎంపీవో.

కాకునూరు గ్రామంలో అధికారుల పర్యటన.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకండి.

వాగులను చెరువులను పరిశీలించిన

ఎంపీవో కిష్టయ్య,ఇరిగేషన్ ఏఈ గీత.

అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోవడానికి సిద్ధంగా ఉంటాయని,ఎవరు కూడా అందులో ఉండరాదని సూచించారు ఎంపీవో కిష్టయ్య,ఇరిగేషన్ ఏఈ గీత..ఆదివారం మండలంలోని కాకునూరు గ్రామంలో స్థానిక మండల అభివృద్ధిశాఖ అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి తో కలసి గ్రామాన్ని సందర్శించారు.ఇందులో భాగంగా వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్లను మరియు పొంగిపొర్లుతున్న వాగులను చెరువులను పరిశీలించారు.అనంతరం వాగుల దగ్గర బారికేడ్ కంచెలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు.గ్రామంలో వర్షానికి కూలిపోయిన పోరండ్ల రాములు ఇంటిని పరిశీలించారు.ప్రభుత్వం నుండి ఆదుకునేలా చేస్తామని అధికారులు వారికి భరోసా ఇచ్చారు.అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ,,పాత ఇళ్లలో,శిథిలా వస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండొద్దని సూచిస్తున్నారు. ఎంపీడీవో వెంట మండల ఎస్సై రాజ్ కుమార్,సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు...



## అప్రమత్తంగా ఉండాలి

అక్షర విజేత నంగునూర్,,:- భారీ వర్షాలు వస్తా నేపథ్యంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నంగునూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వాగులు వంకలు చెరువులు కుంటలు ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఖాతా, ఘనపూర్, అక్కెనపల్లి,బద్దిపడగా వాగు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు సాధ్యమైనంతవరకు బయటకు రావద్దని అన్నారు నంగునూర్ మండలంలోని గ్రామాల్లోని చెరువులు అలుగు పారుతున్నవున్నాహి కాబట్టీ చిన్న పిల్లలు , ప్రజలు చెరువు పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు

# పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలి



అక్షర విజేత పిట్లం.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పురపాలక కార్యాలయం ముందు పెన్షన్ విద్రోహదినం సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సెప్టెంబర్ 1 న తెచ్చిన పెట్టుబడుల స్టాక్ మార్కెట్ ఆధారిత సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని భారీ వర్షాన్ని సహితం లెక్కచేయకుండ టిజిఈ జెఏసి ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పిట్లం మండలం నుండి ఉపాధ్యాయులు తరలి వెళ్లారు టిఎస్ సీపీఎస్ఈయు పిట్లం మండల అధ్యక్షులు రూప్ సింగ్ ప్రధాన కార్యదర్శి రమేష్ రాథోడ్ , ఉపాధ్యక్షులు బాల్ సింగ్,కోశాధికారి రామకృష్ణ పాల్గొన్నారు

# నేలకొరిగిన కోళ్ల ఫారం రూ. 10 లక్షలు నష్టం.

అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి మహబూబాబాద్



మండలంలోని వి ఎస్ మహబూబాబాద్ లక్ష్మంపురం గ్రామంలోని శనివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు గత రెండు సంవత్సరాల క్రితం ఐలబోయిన కమలాకర్ కోళ్ల ఫారం 10 లక్షల రూపాయలతో నిర్మించుకోవడం జరిగిందన్నారు. అందులో 3000 వేల కోళ్లు కూడా ఉన్నాయి అని తెలిపారు. అకాల వర్షం తోటి కోళ్ల ఫామ్ కూలిపోవడం వల్ల దాదాప 16 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. ఇట్టి విషయం పై కుటుంబ సభ్యులందరూ కలిసి అయ్యోపాపం అని గోడుమని ఏడవడం జరిగింది. దీనికి సంబంధించి కోళ్ల ఫారం రైతును ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు గవర్నమెంట్ ను కోరారు.

# సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

. . . బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పల్నాటి కార్తీక్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిది : భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్నాటి కార్తీక్ కోరారు. సోమవారం నుంచి పార్టీ సభ్య నమోదు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అతిపెద్ద పార్టీగా, అత్యధిక సభ్యత్వం గల బీజేపీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సభ్య నమోదును పకడ్బందీగా నిర్వహించాలన్నారు. నెల రోజులపాటు కొనసాగనున్న సభ్యత్వ నమోదులో బూత్ స్థాయి కార్యకర్త నుంచి నాయకుల వరకు పాల్గొని విజయంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోనే జిల్లాను సభ్యత్వ నమోదులో ముందుంచాలని పిలుపునిచ్చారు.

# అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి.

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని గ్రామాలకు తాగునీరు, రవాణా, విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



అక్షర విజేత నల్లగొండ బ్యూరో.జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం నుండి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులపై జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తడిసిన పాత ఇండ్లు, మట్టి మిద్దెలు పడిపోయి ప్రాణహాని జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి ఇండ్ల నుండి ప్రజలను తక్షణమే కాళీ చేయించి సురక్షిత ప్రాంతాలలో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే వర్షాల వలన రహదారులపై నీరు ప్రవహిస్తున్న చోట రవాణా పునరుద్ధరణ చేయాలని, అలాగే విద్యుత్, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడిన చోట తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిన పక్షంలో వెంటనే నీటిని బయటకు పంపించాలని సూచించారు. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం, అలాగే సోమవారం ఇంకా భారీ, అతి భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ట్రాన్స్ పోర్టు అధికారులు గ్రామాలకు రవాణా సౌకర్యాలు చూసుకోవాలని, తాగు నీటి శాఖ తాగునీరు కలుషితం కాకుండా లీకేజీ లను గుర్తించి అరికట్టాలని, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు ఎప్పటికప్పుడు రహదారులను గమనిస్తూ ఓవర్ ఫ్లో అయ్యి ప్రవహించే కాజ్ వేలు, కల్వర్టుల దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రజలు వాటిని దాటే సాహసం చేయకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అక్కడే నిలువరించాలని, వరద ప్రవాహం తగ్గిన తర్వాతే వెళ్లేలా చూడాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం జరగకుండా రైతులను అప్రమత్తం చేయాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్, మూసి ప్రాజెక్ట్ గేట్లు తీసినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ఆయా గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జిల్లాలో అన్ని నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు, వంకల్లో ఎట్టి పరిస్థితులలో మనుషులు, పశువులు దిగవద్దని ,ఈతకు వెళ్ళవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లకూడదని, అలాగే యువత సెల్ఫీలు దిగేందుకు నీటి పరివాహక ప్రాంతాల చెంతకు అసలు వెళ్ళవద్దని కోరారు. పాతబడ్డ పాఠశాలలు ,హాస్టళ్లలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వార్డెన్లు వారి వారి హాస్టళ్ళలోనే ఉండి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, ప్రత్యేకించి తాగునీరు, ఆహారం కలుషితం కాకుండా చూడాలని చెప్పారు. శానిటేషన్ విషయంలో రాజీ పడవద్దని, ఎక్కడైనా షార్ట్ సర్క్యూట్ కు అవకాశం ఉన్నచోట విద్యుత్ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు తెగిపోయేందుకు,బుంగలు పడేందుకు ఆస్కారం ఉన్నచోట లస్కర్ల ద్వారా ముందే గుర్తించి పటిష్టం చేయాలని, ఒక వేళ ఎక్కడైనా తెగిపోతే కింది గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అన్ని గ్రామాలకు తాగు నీరు, రవాణా, విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు టి. పూర్ణ చంద్ర, జె. శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్ పాడ్ ప్రాజెక్టుకు జలకళ

-ఆరు గేట్లు ఎత్తి 3500 క్యూసెక్కుల నీరు విడుదల.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి వనపర్తి జిల్లా మదనాపురం మండలం నిండుకుండల రామన్ పాడ్ పిలకల సంతరించుకుంది రాష్ట్రంలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. రామన్ పాడ్ జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు 6 గేట్ల ద్వారా 3500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రామన్ పాడ్ ప్రాజెక్టు ఇన్ ఫ్లో 3500 క్యూసెక్కులుగా ఉంది.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి 13 గేట్లు, సరళా సాగర్ నుండి శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రెండు గేట్లు ఎత్తగా వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతుండడంతో 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు రామన్ పాడ్ ఇరిగేషన్ ఏఈ రనిల్ రెడ్డి తెలిపారు.



# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు, అధికార యంత్రాంగానికీ కేఎల్ఆర్ విజ్ఞప్తి



అక్షర విజేత మహేశ్వరంలోతట్టు ప్రాంతాలకు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు వెళ్లి అవసరమైన సహాయ కార్యక్రమాలు చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కోరారు.ఆర్కేపురం ఎన్టీఆర్ నగర్, సరూర్నగర్, లో అంబేద్కర్ నగర్, మీర్పేట్, మిథిలానగర్, పరిసర ప్రాంతాలు, జిల్లెలగూడ, సహ జల్ పల్లి, మున్సిపాలిటీలో శ్రీరామ్ కాలనీ, ఫహాడిషరీఫ్, కొత్తపేట ప్రాంతాల్లో వర్షపు నీటి నిల్వతో అంటు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని హెల్త్, మున్సిపల్ శానిటరీ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్లను కోరారు కేఎల్ఆర్.మహేశ్వరం, కందుకూరు మండలాల్లో రైతులు పోలాల్లో విద్యుత్ మోటార్ల దగ్గర జాగ్రత్తగా ఉండాలని సూచించారుబడంగ్ పేట, తుక్కుగూడ మున్సిపాలిటీల్లో రోడ్లు దెబ్బతినటం వల్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని.. అవసరమైతేనే బయటకు రావాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు.విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.

# చెరువును తలపిస్తున్న తహసిల్దార్ కార్యాలయం



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ మహబూబాబాధ్ జిల్లా,తొర్రూరు మండల పట్టణ కేంద్రంలో ఉదయం నుండి ఎడతెరిపు లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో తహసిల్దార్ కార్యాలయం చెరువును తలపిస్తుంది. ప్రధాన రహదారులు,కాలనీలు జలమయమయ్యాయి.భారీ వర్షానికి రహదారులు చెరువులను తలపిస్తున్నాయి.మోకాలు లోతు నీరు ప్రధాన రహదారిపై చేరింది.ప్రవేటు,ప్రభుత్వ పాఠశాలల పిల్లలు పాఠశాలాలకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారింది.భారీ వర్షం పడుతున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు సెలవు దినంగా ప్రకటించాలని ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.భారీ వర్షానికి రోడ్ల పైకి భారీగా నీరు వస్తుండడంతో ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలున్నాయని ఇప్పటికే వాతావరణ శాఖ తెలుపగా అత్యవసరం మైతే తప్పా బయటకు రావొద్దని అధికారులు సూచించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పాలెం ధర్మోరా గ్రామాల మధ్య పెద్ద వాగు నుండి ప్రయాణాలు చేయవద్దు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో మోర్తాడ్ ఎస్సై భూ పల్లి విక్రమ్ మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని పరీక్షించారు. ఈ సందర్భంగా పాలెం ధర్మోరా గ్రామాల మధ్య పెద్ద వాగు పక్కనే ఏర్పాటుచేసిన రోడ్డు గుండా ప్రయాణికులు, వాహనదారులు ప్రయాణం చేయవద్దని తెలియజేశారు. అంతే కాకుండా పాలెం ధర్మోరా గ్రామాల ప్రజలతో చర్చించి, ఇరువైపులా వాహనదారులు ,ప్రయాణికులు వెళ్లకుండా ప్రమాదాల భారీ న గురి కాకుండా ముందస్తుగా రహదారికి ఇరువైపులా ట్రాక్టర్లను ట్రాలీలను అడ్డంగా ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు మోర్తాడ్ ఎస్సై భూ పల్లి విక్రమ్ చర్యలు చేపట్టడం వల్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాల వల్ల ఇబ్బందులు ఏర్పడితే మోర్తాడ్ జి.పి. లకు సమాచారం అందించండి




**అక్షర విజేత, మోర్తాడ్ :** రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించడం, జిల్లా కలెక్టర్ సైతం గ్రామాలలో వర్షాల వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని ఆదేశాలు జారీ చేయడంతో గ్రామాలలో జి.పి. లలో కార్యదర్శులు, జి పి సిబ్బంది అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మోర్తాడ్ జి.పి. శ్రీనివాస్, ఆయా గ్రామాల కార్యదర్శులు తెలిపారు. ప్రజలు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లోనే బయటికి కోరారు. శిథిలవస్థకు, పాడుపడ్డ ఇళ్లల్లో నివసించేవారు వర్షాల వల్ల ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని, అలాంటివారు ముందుగా జిపి కి సమాచారం అందిస్తే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మండల కార్యదర్శులు తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు చేపట్టాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా గ్రామాల, మండల కేంద్రాలప్రజలు ప్రమాదాలకుగాని, ఇబ్బందులకు గాని గురికాకుండా ఉండేందుకై కాంగ్రెస్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తన శ్రేయోభిలాషులు ప్రజలకు గ్రామాలలో, మండల కేంద్రంలో అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు చేపట్టాలని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాలలో గల వాగులు, ఓర్రెలు, నది ప్రవాహక ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలని ఆయన కోరారు. అంతేకాకుండా, గ్రామాలలో మండల కేంద్రంలో పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు అప్రమత్తమై గ్రామాల్లో పర్యటిస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైతం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని కోరారు. ఎవరైనా శిథిలవస్థలో ఉన్న ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా సహాయ సహకారాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ పార్టీ నాయకులు ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలను సందర్శించిన సునీల్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలో భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండ, జోరు గా కురుస్తున్న లో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో అన్ని గ్రామాల శివారులో గల పెద్ద వాగు, పెద్ద వాగులో చెక్ డాములపై ప్రవహిస్తున్న వర్షం నీటిని సైతం పరిశీలించారు. గోదావరి నది ప్రభాక ప్రాంతాల గ్రామాలను సైతం సందర్శించి, వాగులు, వంకలు, గోదావరి నది తీరాన, చెక్ డాంలా, గ్రామాలను సైతం సందర్శించి, అటువైపు ప్రజలు వెళ్లకుండా ఆయా గ్రామాల ప్రజలతో చర్చించి అప్రమత్తం చేశారు. నియోజకవర్గ అధికారిలతో కలిసి పలు గ్రామాల్లో పర్యటించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి నియోజవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి, నది, పెద్ద వాగు, పెద్దవాగులో నిర్మించిన చెక్ డ్యాముల పైపు, మొండి వాగు ప్రాజెక్టు, ఓర్రెలు, వంకలు, రోడ్లపై భారీగా వర్షం నీరు ప్రవహించే రోడ్ల గుండా ప్రజలు వెళ్లకుండా, ప్రజలను, వాహనదారులను అప్రమత్తం చేసి, అటువైపు ఎవరు వెళ్లకుండా కట్టుదట్టమైన చర్యలు సంబంధిత అధికారులతో పాటు చేపట్టి కృషి చేశారు. ఆయా గ్రామాల ప్రజలు ఐదు రోజులపాటు వర్షాలు వాతావరణ శాఖ వెల్లడించిన నేపాధ్యంలో ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని, అవసరమైతే తప్ప బయటకు రాకూడదని అన్ని గ్రామాల, మండలకేంద్రాల ప్రజలకు వివిధ శాఖ అధికారులతో కలిసి కృషి చేశారు. అంతేకాకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వివిధ శాఖల అధికారులకు అప్రమత్తం చేస్తూ ఆదేశించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ గారు మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఆత్యవసమైతే తప్పా బయటకు రాకుడని, ప్రయాణాలు కూడా వాయిదా వేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఐదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపాధ్యంలో, చెరువులు, కుంటలు, తెగిపోకుండా, ప్రజలు అటువైపు వెళ్లకుండా, అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడమే కాకుండా, ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారుల యంత్రాంగం పూర్తిస్థాయిలో గ్రామాల్లో, మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీలో సిద్ధంగా ఉండి, ప్రజలకు ప్రాణహాని కలగకుండా, సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు వివిధ శాఖల అధికారులకు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సూచించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి.



**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన విషాకర సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది..పోలీసులు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం...ఫరూక్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి శేఖర్(35) సంవత్సరాలు గల వ్యక్తి గ్రామానికి సమీపంలో ఉన్న పల్లె చెరువులో చేపలు పట్టడానికి దిగాడు.వల వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీస్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని,రెస్క్యూటివ్,ఫైట్స్ సిబ్బంది మృతదేహాన్ని బయటకి తీశారు. ఇందులో ఎస్ఐ బాలరాం,కానిస్టేబుల్ శ్రీనివాస్, గజ ఇత గాళ్ళ సహాయపడ్డట్లు పోలీసులు తెలిపారు..కాగా,ఎరుకల శేఖర్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి..

# నీట మునిగిన పంటలు.

## ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతన్నల ఆవేదన.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** రంగారెడ్డి జిల్లా జిల్లెడు చౌదరిగుడ మండలం చేగిరెడ్డి ఘనపూర్ గేట్ వద్ద ఉన్న చెరువు నిండి అలుగు పారుతుండడంతో నీరు మొత్తం



పంట పొలాల్లోకి చేరుతుంది దీంతో చెరువు కింద ఉన్న వందల ఎకరాల్లో పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంట పొలాలు నీటిలో ఉండిపోవడంతో పంటలు చెడిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంట పొలాల్లో నిలిచిన నీరును దిగువకు పంపించేందుకు రైతులు ప్రయత్నం చేస్తున్నారు.అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మమ్మల్ని ఆదుకోండంటూ గోడు వెళ్ళబచ్చుతున్నారు.

# ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాతా వాగు రోడ్డుపై పొంగుతున్నది కావున జాలపల్లి నుండి ఖాతా, మరియు ఖాతా నుండి జాలపల్లి వెళ్లే రోడ్డును స్టాపర్స్ తో బ్లాక్ చేయడం జరిగింది. రాజగోపాలపేట మండల ప్రజలకు మరియు జాలపల్లి, ఖాతా గ్రామస్తులు మరియు వాహనదారులు ఎవరు కూడా ఆ రోడ్లో వెళ్ళవద్దని సూచించారు.

# ఎట్టకేలకు ప్రవహిస్తున్న పెద్దవాగు

### చిగురించిన రైతుల్లో ఆశలు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లో గల మోర్తాడ్, వేల్పూర్, కమ్మర్ పెల్లి, బాల్కొండ, భీంగల్, మెండోరా, ముప్కాల్, ఏర్గట్ల మండల కేంద్రాల్లో గల ఆయా గ్రామాల్లో గల చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, పెద్దవాగులో నిర్మించిన చెక్ డ్యాములు, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పొంగి పోర్లిప్రవహిస్తున్నాయి. జిల్లాలోని అతిపెద్ద చెరువుగా పేరుపొందినమోర్తాడ్ లోని ముసలమ్మ చెరువు, కమ్మర్పల్లి మండలంలోని బసిరాబాద్ గ్రామ సమీపంలో గల కాడి చెరువు, అన్ని గ్రామాల చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండి అలుగునుండి పొంగి ప్రవహిస్తున్నాయి. అంతేకాకుండా ఈ వర్షాకాలంలో పెద్ద వాగు అటు ఇటు ఆనుకొని వర్షం నీటితో ప్రవహించడం ఇదే మొదటిసారి. పెద్ద వాగు ప్రవహించడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. దీంతో ఆయా గ్రామాల తాసిల్దారులు, పోలీస్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, వివిధ శాఖల అధికారులు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల వాగులు, వంకలు, ప్రాజెక్టులు, చెరువులు, చెక్ డ్యాములు, నది ప్రవాహక ప్రాంత అన్ని వివిధ శాఖల అధికారులు గ్రామాలలో పర్యటించి అటువైపు ప్రజలు వెళ్లకుండా ఆయా గ్రామాలలో ప్రజలతో చర్చించి, సమావేశాలు నిర్వహించి, కట్టుదిట్టమైన చర్యలు ఏర్పాటు చేశారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



అక్షర విజేత మహేశ్వరంరానున్న రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. కాబట్టి మహేశ్వరం నియోజకవర్గము ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను,కరెంట్ స్తంబాలను తాకవద్దు. రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పొంగి పొర్లుతున్న చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని, సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.. ఈ సమయంలోసంబంధిత అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

## ఎస్పీఎం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు కసరత్తు




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణం ఎస్పీఎం మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. మిల్లు పునః ప్రారంభమైన తర్వాతఎన్నికలు జరుగుతుండడంతో కార్మికుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మిల్లులోని 15 గుర్తింపు సంఘాలు తమ సంవత్సర నివేదికలనుఅందజేయాలని డీసీఎల్ సునిత లేఖలు పంపించడంతో ఆయా సంఘాలు నివేదికల తయారీలో నిమగ్నమయ్యాయి. మరో వైపు తమ సంఘం తరపున ఎవరిని బరిలో దింపాలనే దానిపై సైతం కసరత్తు చేస్తున్నాయి.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ నాయకులు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణంలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రావి శ్రీనివాస్ సమక్షంలో పెంచికల్పేట మండల అధ్యక్షుడు బండు, నాయకుడు లచ్చన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఎస్పీ నాయకులు మాజీ ఉప సర్పంచి దేవదాస్, గణపతితో పాటు 20 మంది పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు.



## భారీ వర్షాల వల్ల రోడ్లు, చెరువులు, బ్రిడ్జిలకు నష్టం వాటిల్లితే సీ.ఎం. దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి కృషి చేస్తా

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో ఆయా మండల కేంద్రాలతో పాటు, మండలాల్లోని గ్రామాలలో వర్షాల వల్ల, చెరువులు, కుంటలకు, రోడ్లకు, వంతెనలకు, నష్టం వాటిలితే, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, అభివృద్ధికి కృషి చేస్తానని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆయా గ్రామాల ప్రజలకు, మండల కేంద్రాల్లోని ప్రజలకు ఆదివారం రోజున నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాలతో పాటు, అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తన అనుచరులతో, సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలకు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మనోధైర్యం అందజేశారు. ఆయన వెంట తాజా మాజీప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

### బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పల్నాటి కార్తీక్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్నాటి కార్తీక్ కోరారు. సోమవారం నుంచి పార్టీ సభ్య నమోదు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అతిపెద్ద పార్టీగా, అత్యధిక సభ్యత్వం గల బీజేపీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సభ్య



నమోదును పకడ్బందీగా నిర్వహించాలన్నారు. నెల రోజులపాటు కొనసాగనున్న సభ్యత్వ నమోదులో బూత్ స్థాయి కార్యకర్త నుంచి నాయకుల వరకు పాల్గొని విజయంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోనే జిల్లాను సభ్యత్వ నమోదులో ముందుంచాలని పిలుపునిచ్చారు.

## పాలెం ధర్మోరా గ్రామాల మధ్య పెద్ద వాగు నుండి ప్రయాణాలు చేయవద్దు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో మోర్తాడ్ ఎస్సై భూ పల్లి విక్రమ్ మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని పరీక్షించారు. ఈ సందర్భంగా పాలెం ధర్మోరా గ్రామాల మధ్య పెద్ద వాగు పక్కనే ఏర్పాటుచేసిన రోడ్డు గుండా ప్రయాణికులు, వాహనదారులు ప్రయాణం చేయవద్దని తెలియజేశారు. అంతే కాకుండా పాలెం ధర్మోరా గ్రామాల ప్రజలతో చర్చించి, ఇరువైపులా వాహనదారులు ,ప్రయాణికులు వెళ్లకుండా ప్రమాదాల భారీ న గురి కాకుండా ముందస్తుగా రహదారికి ఇరువైపులా ట్రాక్టర్లను ట్రాలీలను అడ్డంగా ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు మోర్తాడ్ ఎస్సై భూ పల్లి విక్రమ్ చర్యలు చేపట్టడం వల్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### అశ్వారావుపేట నాయకులు జూపల్లి రమేష్

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా గత మూడు,నాలుగు రోజులుగా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. అశ్వారావుపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ ప్రజలను కోరారు. భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. అని అందువలన అత్యవసరం అయితేనే ప్రజలు ఇంటి నుండి



బయటకు రావాలని, విద్యుత్ స్తంభాలు తాకరాదాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎదైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వాలని తక్షిణమే అధికారులు వారికి కావాల్సిన సహాయ చర్యలు తీసుకుంటారని తెలిపారు. కనుక అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని. చిన్న పిల్లలను బయటకు సింగిల్ గా పంపించోద్దని కోరారు. అత్యవసరం అయితే తప్పా ఎవరు బయటకు రావద్దని ఆయన కోరారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# బడుగు బలహీన విద్యార్థులకు ఫీజు రియంబర్సమెంట్స్, స్కాలర్షిప్ లను వెంటనే ప్రభుత్వం అందించాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్, స్కాలర్షిప్ లను తక్షణమే నిధులు విడుదల చేసి విద్యార్థులకు అందించాలని, బీసీ, ఉద్యమకారుల సంఘం, దళిత సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు యామాద్రి నరసయ్య, డి. దశరథ్, మల్లూరి రాజారాం, జాంబవ చాంబర్ మామిడి గంగాధర్, బన్న రమేష్, బాబురావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలల్లో, సాంఘిక సంక్షేమ గురుకుల, జ్యోతిరావు పూలే పాఠశాలల్లో సరియైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవని, సరైన భోజనము అందించడం లేదని, సరి అయిన గదులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆరోపించారు. గత పాలనలో పేద విద్యార్థుల భవిష్యత్తును నాశనం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే, కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా వ్యవహరిస్తే ఆందోళనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తదితరులుపాల్గొన్నారు.



# శిథిలావస్థలో నివాసితులను సురక్షితమైన ప్రాంతాలకు తరలించిన అధికారులు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం ఆయా మండలాల్లో గల, గ్రామాలలో గల శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాల సభ్యులను ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి, నాగంపేట్ ,రేంజర్ల, గ్రామాలలో ఎంపీడీవో ముజాపరుద్దీన్, తాసిల్దార్ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయ లకు సురక్షితంగా తరలించారు. ఆయా గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలను, చెరువులను కుంటలను, మండల వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు సందర్శించి పరిశీలించి పలు చర్యలు చేపడుతున్నారు. అలాగే మోర్తాడ్ గ్రామంలోని దళితవాడలో ఒక కుటుంబ సభ్యులు వారి ఇల్లు వర్షాలకు పైకప్పు నుండి నీరు ఇంట్లోకి కురుస్తుండడం వల్ల వారిని సురక్షితమైన డబుల్ బెడ్ రూమ్ లోకి తరలించినట్లు మోర్తాడ్ గ్రామకార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.




# డ్రైనేజీ లేక ఇళ్లలోకి వర్షం నీరు

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణ పరిధిలోని 10 వార్డ్ లోని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీటితో నిండుకుండలా మారింది. ఇది కేవలం మున్సిపాలిటీ యంత్రాంగ నిర్లక్ష్యం అని వార్డ్ ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ వార్డ్ పరిధిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు మున్సిపాలిటీ ఆఫీస్ సివిల్ హాస్పటల్, పోలీస్ స్టేషన్ మొదలుకొని ఈ వార్డ్ లో ఉన్న పట్టించుకోకుండా గతంలో వార్డ్ పరిస్థితిల గురించి పలుమార్లు సంబంధిత అధికారులకు, కౌన్సిలర్ కు విన్నవించిన అప్పటి కమిషనర్, చైర్మన్ కు వినతి పత్రాలు అందజేసిన ఇప్పటివరకు ఈవార్డ్ పరంగా ఎలాంటి మార్పులకు చోటు చేసుకోలేదు మున్సిపాలిటీ యంత్రాంగంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు ఉన్న డ్రైనేజ్ ను కూల్చివేయగా ఈ మురుగునీరు, వర్షపు నీరు లోతట్టు ప్రాంతాలైనటువంటి పదో వార్డ్ లోకి ఇండ్లలోకి నీరు వచ్చి చేరడం జరిగింది.అంతేకాకుండా బయటకి వెళ్లలేని పరిస్థితి, సరైన రోడ్డు లేకపోవడం పై ప్రజలు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని 10వార్డ్ ప్రజలు కోరుతున్నారు.



# అధికారుల నిర్లక్ష్యమా ... ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు శాపమా

## మాపై దయ చూపించండి మహాప్రభువు అంటున్న రైతులు

## ప్రభుత్వాలు మారిన అధికారుల పని తీరు మారదా?

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో పెద్ద వాగు ప్రాజెక్టుకు గత జులై నెలలో అతి భారీ వర్షాలకు గండిపడిన విషయం అందరికీ వితమే. ఇద్దరు మంత్రులు స్థానిక ఎమ్మెల్యేజారే ఆదినారాయణ. పై అధికారులు పరిశీలించి. అతి త్వరలో ఆ గండి పూడ్చి రైతులకు నీరు అందించాలని ఉద్దేశంతో. వెంటనే నిధులు కేటాయించి. వేగవంతంగా పనులు మొదలుపెట్టారు. ఆ పనుల్లో భాగంగా.పెద్దవాగు ప్రాజెక్ట్ రింగుబండ వేసి పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నది కానీ సదరు కాంట్రాక్టర్. అలసత్వమా లేక పనిలో నాణ్యత లేకపోవడం కానీ నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు ఆ రింగుబండ.కొట్టుకుపోయింది దీనికి మూడు కోట్ల 50 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. 28వ తారీకు వరకు పూర్తి చేస్తామని అధికారులు కాంట్రాక్టర్లు చెప్పారు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి. హామీ కూడా ఇచ్చారు. కానీ నాసిరకం మట్టి పోయటం మట్టిని వైబ్రేటింగ్ ద్వారా గట్టిపరచక పోవడం వలన నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు కట్ట తెగిపోయింది. దీనిలో అధికారుల కాంట్రాక్టర్ల తప్పిదాలు అనేకం ఉన్నాయి. ఈ కట్ట తెగిపోవడం వలన ఈ సంవత్సరం పాటు రైతులకు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. కావున ఈ పెదవాగు ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న రైతాంగం ఆశలు అడియాశలుగా మారాయి. ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రాబోయే వ్యవసాయ సీజన్ కైనా నీళ్లు ఇచ్చే విధంగా ఈ కట్టను గండి పూడ్చాలని ఆ ప్రాంత రైతాంగం కోరుకుంటున్నారు,





# ప్రజలు వాగులు, చెరువుల వద్దకు వెళ్లొద్దు

**అక్షర విజేత, నందిపేట్ :** భారీ వర్షాలు కురుస్తున్ననేపథ్యంలో ప్రజలు గోదావరికి కానీ వాగులు, చెరువుల వద్దకు వెళ్లొద్దని నందిపేట్ ఎస్సై హరిబాబు తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని, బట్టలు ఉతకడానికి వెళ్లరాదని సూచించారు. పిల్లలు విద్యుత్ స్తంభాలను గాని, విద్యుత్ వైర్లని గాని తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు ఎవరు బయటకు రాకూడదని ఎస్సై తెలిపారు.



# సిర్పూర్ నియోజకవర్గంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిది** ,సిర్పూర్ నియోజకవర్గంలో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ఆయా తహశీల్దార్ కార్యాలయాల్లోఅధికారులు కంట్రోల్ రూమ్లను కేటాయించి సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలనుఏర్పాటు చేశారు. చింతలమనేపల్లి-9490357244, కౌటాల-9490917452, బెజ్జూర్-9908806799,దహేగాం-9391290271, ఎంచికల్పేట్-7416676290, కాగజ్ నగర్-9492083936 నంబర్లకు ప్రజలు సంప్రదించాలని సూచించారు.

# ఆర్మూర్ లో భారీ వర్షపాతం నమోదు

**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ డివిజన్ పరిధిలో భారీ వర్షపాతం నమోదు అయింది. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ లో67.3, ధర్పల్లి మండలంలో, 174.5, సిరికొండ మండలంలో 115.3, జాకోర మండలంలో 101.5, చందు మండలంలో 82.5, కమ్మర్పల్లి మండలంలో 78.5, ఇందల్వాయి మండలంలో 62.3, వేల్పూర్ మండలంలో 61.8, ముప్కాల్ మండలంలో 58.0, భీంగల్ మండలంలో 53.3, ఎడిపల్లి మండలంలో50.3, మోస్రా మండలంలో 46.3,జక్రాన్పల్లి మండలంలో46.3, మోర్తాడ్ మండలంలో45.8, నవీపేట్ మండలంలో42.3, బాల్కొండమండలంలో40.5, మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

**అక్షర విజేత కొండపాక** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) తో బాధితునికి కుకునూర్ పల్లి ఎస్ ఐ పి శ్రీనివాస్ అందజేశారు. కుకునూర్ పల్లి మండలం మంగోల్ గ్రామానికి చెందిన పోచమైన రవి కొన్ని రోజుల క్రితం మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు తెలిపారు. బాధితుడు వెబ్ సైట్లో చేసిన ఫిర్యాదు ఆధారంగా సీఈఐఆర్తో ఆ ఫోన్లను రికవరీ చేసుకుని అదివారం బాధితులకు అందజేసిన్నట్లు ఎస్ ఐ తెలిపారు. వెబ్ సైట్లో ఫిర్యాదు చేయలేని వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయొచ్చని ఆయన సూచించారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ప్రాంత పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అక్షర విజేత, ఆర్మూర్ :** నిజామాబాద్ జిల్లాలో, పక్కనే ఉన్న నిర్మల్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డివిజన్ నంబర్ వన్ అధికారి డి .ఈ. శ్రీనివాస్ వెల్లడించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ గోదావరి నది పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి నది వైపు పశువుల కాపర్లు, చేపలు పట్టేవారు, గోదావరినది పరివాహ ప్రాంత గ్రామాలలో గల పుష్కర నదుల వద్దకు భక్తులు వెళ్లా వద్దని, ఆయా గ్రామాల ప్రజలు గోదావరి నది వైపు వెళ్ళకూడదని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డి. ఈ. శ్రీనివాస్ కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దోనకల్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను శనివారం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. దొనకల్ గ్రామానికి చెందిన ముత్యం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను సందర్శించి, పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన వంశీ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకుడి ఆత్మహత్యాయత్నం

### . . . చికిత్స పొందుతూ మృతి

**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ మండలం ఖుద్వాన్పూర్ గ్రామానికి చెందిన సుకృత్ (22) అనే యువకుడు పోలీస్ స్టేషన్ ఆవరణలో గడ్డ మందు ఆత్మహత్యాయత్నం చేసి



చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సుకృత్ గత ఏడాది రజిత అనే యువతిని కులాంతర వివాహం చేసుకున్నాడు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో, శుక్రవారం నందిపేట్ పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ అనంతరం భార్య రజిత తన భర్త సుకృత్ వద్దకు తిరిగి వెళ్లడానికి నిరాకరించడంతో మనస్థాపానికి గురైన సుకృత్ శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేసినా, అప్పటికే మందు తాగడంతో సుకృత్ను హుటాహుటిన మండల కేంద్ర ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతుండగానే సుకృత్ ఆదివారం ఉదయం మరణించాడు. అనంతరం సుకృత్ భౌతిక కాయాన్ని భార్య రజిత తల్లిదండ్రుల ఇంటి వద్ద ఉంచి, ఆయన కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిబాబు తెలిపారు.

# నేడు విద్యా సంస్థలకు సెలవు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు ఈ నెల 2వ తేదీన (సోమవారం) సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# వర్షంలో పనులు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది





**అక్షర విజేత, మోర్తాడ్ :** బంగాళాఖాతం లో ఏర్పడిన వాయుగుండం కారణంగా రెండు, మూడు రోజులు అతి నుండి, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ వెల్లడించడం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పర్యటించి పలు ముందస్తు జాగ్రత్త చర్యల పనులు చేపట్టారు. భీంగల్ గతంలో జరిగిన తప్పులు మల్లి పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. వాన నీరు పోయేందుకు అడ్డుగా నిలిచిన చెత్తను, ముళ్ల పొదలను తొలగించారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు జేసీబీ సహాయంతో యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టారు. మురికి కాలువల్లో పేరుకు పోయిన చెత్తను తొలగించారు. నీరు పోయేందుకు అడ్డుగా ఉన్న చెట్లను, ముళ్ల పొదలను తొలగించారు. గతంలో నీరు పోయేందుకు అనువుగా ఉండే దారులు మూసుకుని పోగా వాటిని క్లియర్ చేశారు. అయ్యప్ప నగర్లో గత రెండు వర్షాకాలల్లో నీరు నిలిచి ఇబ్బంది గా మారేది, కాని ఈసారి మున్సిపల్ అధికారులు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. వర్షం కురుస్తున్న జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడం వల్ల, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణకు, మున్సిపల్ సిబ్బందికి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోధిరే స్వామి కౌన్సిలర్లు, ఆదివారం దగ్గరుండి పనులు చేయిస్తూ అధికారులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ నాయకులు సహకారాలు అందజేశారు. ముందు జాగ్రత్తగా మున్సిపల్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించేందుకు నలుగురు సిబ్బంది ని నియమించడం జరిగింది అని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ తెలిపారు. ప్రజలు ఏదైనా సమస్య వస్తే కంట్రోల్ రూమ్ కీ కాల్ చేయాలని ప్రచారం నిర్వహించారు. ఏ రాత్రి అయినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించేందుకు మున్సిపల్ సిబ్బంది, అధికారులు సిద్ధంగా ఉన్నట్టు మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి సహాయ సహకారాలు అందించడం పట్ల మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణ అభినందనలు తెలిపారు.

### అక్రమ రేషన్ బియ్యం తరలింపు

# అక్రమదారులకు కాంగ్రెస్ నాయకుల వత్తాసు

**అక్షర విజేత, మోర్తాడ్ :** నిరుపేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలని సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ఉచిత బియ్యం పథకం కింద కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా బియ్యం అందిస్తుంటే, అట్టి పథకాన్ని పక్క త్రోవ పట్టిస్తూ కాంగ్రెస్ నాయకులు తమ కమిషన్ల కక్కుర్తికి అలవాటు పడి, రెవెన్యూ అధికారులపై ఒత్తిడి పైరవీలు చేస్తూ, అక్రమ బియ్యం రవాణా అక్రమార్కులకు మోర్తాడ్ మండల కేంద్రాన్ని అడ్డగా మార్చారని,మోర్తాడ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పుప్పల నరేష్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. మోర్తాడ్ మండలంలో గల పోలీస్ స్టేషన్ పక్కనే గల, సమీపంలో గల రేషన్ బియ్యం అక్రమ అడ్డాగా మార్చి, అర్ధరాత్రి యదెచ్చగా అక్రమ బియ్యాన్ని రవాణా చేస్తున్న, సంబంధితసివిల్ సప్లై అధికారులు గానీ, మండల రెవెన్యూ అధికారులు గానీ, ఎలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని ఆయన అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఆక్రమ



బియ్యానికి కొమ్ముకాకొమ్ముకాస్తు పైరవీలు చేసే కాంగ్రెస్ నాయకులు తలోగ్గి అక్రమ బియ్యం రవాణాను అడ్డుకోకపోతే, నష్ట పోయేది అధికారులైనని ఆయన పైరవీలకు తావివ్వకుండ అక్రమ బియ్యం రవాణా చేస్తున్న అక్రమార్కుల పై దృష్టి సారించి, సంబంధిత సివిల్ సప్లై, మండల రెవెన్యూ అధికారులు అక్రమ బియ్యం రవాణా కు అడ్డుకట్ట వేయాలని మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్ కోరారు. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై, రెవెన్యూ అధికారు లు నిర్లక్ష్యం వైష్ణ తీరు పట్ల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన లు కొనసాగిస్తామని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పుప్పల నరేష్ అధికారులను హెచ్చరించారు.

### జల్ పల్లి మున్సిపాలిటీ లో

# కాంగ్రెస్ పార్టీ కి గట్టి ఎదురుదెబ్బ

**కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి 30 మంది యువకులు మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరిక**



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం పరిధి జల్ పల్లి మున్సిపాలిటీ సాదత్ నగర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన 30 మంది కార్యకర్తలు జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ హమీద్ షర్ఫుద్దీన్,మరియు సీనియర్ నాయకులు . బదర్,ఆధ్వర్యంలో జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి,, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు



సబితా ఇంద్రారెడ్డి, సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగినది,పార్టీలో చేరిన యువకులకు బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన సబితా ఇంద్రారెడ్డి, ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ,.. మా ప్రాంత అభివృద్ధి గడిచిన ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శూన్యమని గ్రహించి గతంలో సబితా ఇంద్రారెడ్డి, చేసినటువంటి అభివృద్ధి తప్ప,, ప్రస్తుత పరిస్థితుల్లో మా యొక్క సమస్యలను పట్టించుకునే నాథుడు లేక ఆ పార్టీలో ఇమడలేక ఆవేదనతో మా కాలనీ అభివృద్ధి జరగాలంటే అమ్మ సబితా ఇంద్రారెడ్డి తోనే సాధ్యమని భావించి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన యువకులకు సముచిత స్థానం కల్పిస్తానని, పార్టీ కోసం మరింత కష్టపడి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలి

. . . డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి, సీ.ఎస్

. . . వీ.సీ ద్వారా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సమీక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఆదివారం వారు డీ.జీ.పీ డాక్టర్ జితేందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద ప్రభావిత పరిస్థితులను సమీక్షించారు. ఒక్కో జిల్లా వారీగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, చేపడుతున్న సహాయక చర్యల గురించి ఆరా తీశారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేంతవరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుంటే తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపిస్తామని పేర్కొన్నారు. అయితే, ఎన్డీఆర్ఎఫ్ బృందాల వచ్చే వరకు వేచి చూడకుండా, పోలీసులు, ఫైర్ సిబ్బంది సేవలను వినియోగిస్తూ ప్రాణనష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ప్లాటూన్ల పోలీస్ బలగాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. చేపల వేటకు, ఈత సరదా కోసం చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. ప్రస్తుత సమయంలో ఎవరు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. వర్ష ప్రభావిత జిల్లాలలో పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వే లపై నుండి నీరు ప్రవహిస్తున్న మార్గాల గుండా వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు తెగిపోకుండా ముందస్తు అప్రమత్తతో కూడిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ వరద పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేకంగా భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని, ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారీ వర్షాల నేపథ్యంలో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్న విధానాన్ని, సంబంధిత అధికారులకు వెంటదివెంట సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్న తీరును పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిని ఎవరికి తెలియజేశారు తదితర వివరాలను కంట్రోల్ రూమ్ లో ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ టైపిస్టు అహ్మద్ పాషాను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూమ్ కు సమాచారం అందిన వెంటనే సంబంధిత ప్రాంతాల అధికారులను అప్రమత్తం చేయాలని, నిరంతరం 24/7 గంటల పాటు కంట్రోల్ రూమ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసినందున పూర్తి జాగరూకతతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కాగా, వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు నెలకొంటే ప్రజలు ఏ సమయంలోనైనా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08462 - 220183 కు సమాచారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ఏ.ఓ ప్రశాంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు

రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..అందెల



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గ ప్రజలారా గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా,అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరమైతేనే తప్ప మీరు బయటకు వెళ్లాలని కోరుతూ,మీ ప్రాంతాల్లో తడిసిన కరెంటు స్థంబాలకు దూరంగా ఉండాలని,పంట పొలాల్లో రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.అదేవిధంగా మన గ్రామంలో గాని పట్టణంలో గాని తెరిచి ఉన్న డ్రైనేజీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరుతున్నాను..లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు నాతో పాటు ప్రతి ఒక్కరము వారికి అందుబాటులో ఉందాం.అందెల శ్రీరాములు యాదవ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్

# భారీ వర్షాలకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

కంగ్టి సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్



అక్షరవిజేత,కంగ్టి :భారీ వర్షాలకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కంగ్టి సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రెండు రోజుల్లో భారీ నుండి అతి భార్య వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అన్నారు గ్రామాలలో విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని అన్నారు మరియు పురాతనమైన ఇండ్లలో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అన్నారుఅత్యవసరమైతే తప్ప అనవసరంగా బయటకు రావద్దని అన్నారు చెరువులు కుంటలు దాటోదన్నారు మండలంలోని ఆయా గ్రామాలలో వర్షాల వల్ల ఇబ్బంది ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు అదేవిధంగా హెల్ప్ లైన్ నెంబర్ 8712656760 ఏర్పాటు చేశామని అన్నారు.

# నీట మునిగిన పంటలు, కొట్టుకుపోయిన మోటార్లు పైప్ లైన్లు

. . . ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు



**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ నియోజకవర్గం లోని ఆయా గ్రామాల్లో భారీ వర్షాల వల్ల వరి పంట నీట మునిగిందని, మొక్కజొన్న పంట నష్టం వాటిల్లిందన్నారు. పెద్ద వాగు పరిసర గ్రామాల ప్రాంతాల్లో నిర్మించిన చెక్ డ్యాముల పైనుండి వర్షపు నీరు భారీగా పొంగిపోర్లి ప్రవహిస్తుండడంతో చెక్ డాంల ప్రక్కనే గల పంట పొలాలు, తోటలు సాగు చేయడం జరిగిందని, పంట పొలాల్లోకి, తోటల్లోకి పెద్దవాగులో నుండి పైప్ లైన్ లు ఏర్పాటు చేసుకొని, మోటర్లు, స్టార్టర్లు నీటి ప్రవాహానికి కొట్టుకు పోయాయన్నారు. పలు గ్రామాల రైతులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయల పంటలు, పైప్ లైన్లు, మోటార్లు కొట్టుకుపోవడం వల్లనష్ట పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రమాద నివారణకు బారికేట్స్ పెట్టించిన ఎస్సై అనూష



**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామం నుంచి రాగంపేట గ్రామానికి వెళ్లే రహదారి పైన గల పంది వాగు ఉప్పొంగిపొర్లడం వలన ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు స్థానిక ఎస్సై అనూష రెవిన్యూ సిబ్బంది ఆర్ఐ నాగరాజు లు దారికి అడ్డంగా బారికేట్స్ పెట్టడం జరిగింది కావున కావున గ్రామ ప్రజలు అత్యవసరం ఉంటే తప్పించి ఇళ్ల నుంచి బయటికి రావద్దు అని కోరారు

# నేడు విద్యా సంస్థలకు సెలవు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు ఈ నెల 2వ తేదీన (సోమవారం) సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దోనకల్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను శనివారం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. దొనకల్ గ్రామానికి చెందిన ముత్యం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను సందర్శించి, పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన వంశి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రాజన్న ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు

అక్షర విజేత వేములవాడ వేములవాడలో శ్రీ రాజ రాజేశ్వరి స్వామి దేవాలయంలో శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ వారు శ్రావణ మాసం సందర్భంగా వేములవాడ రాజన్న



ఆలయంలో ని ఓపెన్ స్లాబ్ యందు శ్రవణ మాసం శివపాద మంజీరనాదం నృత్యకార్యక్రామలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ను మొదటగా ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

# మానవత్వం చాటిన మహేశ్వరం పోలీసులు



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం గ్రామం లోని జేజే ఫార్మసీ కాలేజ్ దగ్గర లో గల పొలం లో ఒక గుర్తు తెలియని మరియు మతిస్థిమితం లేని వ్యక్తి అచేతన స్థితిలో పడిపోయి వర్షం లో తడుస్తూ ఉండడంతో సమాచారం అందుకున్న మహేశ్వరం పోలీస్లు అక్కడికి చేరుకొని సహాయం అందించి మహేశ్వరం గవర్నమెంట్ హాస్పిటల్ చేర్పించి చికిత్స చేయించి నారు మరియు తదుపరి మెరుగైన చికిత్స నిమిత్తము మహేశ్వరం పోలీస్ వారు ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కి తరలించి నారు, పైన తెలిపిన వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లు అయితే వెంటనే మహేశ్వరం పోలీస్ వారికీ సమాచారం అందించగలరు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

.కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గట్టేపల్లి మహేందర్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



కాంగ్రెస్ యువ నాయకులు గట్టేపల్లి మహేందర్ కోరారు. గత రెండు మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లాను ఆరెంజ్ జోన్ లో ప్రకటించిందని జిల్లావ్యాప్తంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని ఈ నేపథ్యంలో పొంగిపొర్లుతున్న వాగులను దాటడం గాని చేపల వేట కోసం చెరువుకి వెళ్లిన వారు గాని అప్రమత్తంగా ఉండాలన్నారు. కరెంటు స్తంభాలు దగ్గర పాడుబడిన ఇళ్లలో ఉండకూడదని తెలిపారు. అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని ప్రజలకు సూచించారు. ఎక్కడైనా ప్రజలకు ఇబ్బంది కలిగితే కాంగ్రెస్ పార్టీ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# అనుమానంతో భార్యను మట్టుబెట్టిన రిటైర్డ్ జవాన్

అక్షర విజేత, నిజామాబాద్ రూరల్ : డిచ్ పల్లి మండల కేంద్రంలో గత నెల 29న జరిగిన వివాహితది అనుమానస్పధ మృతి కాదని భర్తే హత్య చేశాడని పోలిస్ లు వెల్లడించారు.. అదివారం డిచ్ పల్లి పోలిస్ స్టేషన్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిచ్ పల్లి సిఐ మల్లేష్ కథనం ప్రకారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం యాచారం గ్రామానికి చెందిన రాథోడ్ విజయ అలియాస్ మీనాక్షి కి 2016లో వెస్లి నగర్ కు చెందిన రిటైర్డ్ జవాన్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తితో రెండవ వివాహం జరిగింది. గత సంవత్సరం నుంచి తన రెండవ భార్య విజయ తో కలిసి హైదరాబాద్ ఉంటున్న గబ్బర్ సింగ్కొ న్ని రోజుల క్రితం డిచ్పల్లిలోని ఆర్ఎస్ లోని తన ఇంటికి తీసుకొచ్చాడు. అయితే గత నెల 29న విజయ ఇంట్లో అనుమానాస్పదంగా ఉరి వేసుకుని మృతి చెందింది. దీంతో విజయ మృతి పై మృతురాలి తల్లి డిచ్పల్లి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా విజయను భర్త



చున్నీతో గొంతు బిగించి హత్య చేసి అనంతరం ఫ్యానుకు వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు సిఐ మల్లేష్ వెల్లడించారు. అయితే గబ్బర్ సింగ్ తన భార్య విజయ ఇతరులతో తరుచు పోన్ లో మాట్లాడడం వల్లే అనుమానంతో హత్య చేసినట్లుగా తెలిపారు.గబ్బర్ సింగ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని పేర్కొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

. బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని, పదవీ విరమణ తరువాత ఉద్యోగి కుటుంబం రోడ్డు పైకి వచ్చే పరిస్థితి వచ్చిందని,అనేక రాష్ట్రాలలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించిందని,అదే విధంగా మన రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్



విధానాన్ని వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ శంకర్,మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్,డిచ్ పల్లి మండలం బిసిటియు అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులతో సమీక్ష

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-శనివారం సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గల పరిస్థితులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ విసి(వీడియో కాన్ఫరెన్స్) ద్వారా గౌరవ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సమీక్షించారు అదేవిధంగా జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ ఇతర నష్టాలు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేయడం జరిగింది అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ జిల్లా హెడ్ క్వార్టర్ లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు ఎలాంటి అవసరం కలిగిన వెంటనే అక్కడికి చేరుకునేలా ఉండాలని తెలియజేశారు

అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ను జిల్లా ఎస్పీ గారితో కలిసి కలెక్టర్ గారు సందర్శించారు. ఇప్పటివరకు వచ్చిన కాల్స్ యొక్క లిస్ట్ ని పరిశీలించారు అదేవిధంగా ప్రతినిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల నుంచి వచ్చిన కాల్స్ ను సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారుఈ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ పలు సూచనలు చేయడం జరిగిందిలి జిల్లాలో ఆదివారం సోమవారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు లి ఇప్పటికే ఉప్పొంగుతున్న వాగులు, బ్రిడ్జిల వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు లి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని, పోలీసులకు సూచించారు.మరియు సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారులి పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే





సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కావున అలాంటి ఇళ్ళల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారులి వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారులి అలాగే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే డయల్ 100, సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని ఒక ప్రకటనలో తెలిపారు

# సభ్యత్వం నమోదు చేసుకోవాలి

అక్షర విజేత గజ్వేల్ సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని బిజెపి నాయకులు,కార్యకర్తలు అందరు బిజెపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని మర్కుక్ మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా కొండ బాలకృష్ణ మాట్లాడుతూ బిజెపి జాతీయ కార్యవర్గం ఉత్తర్వులను అనుసరించి రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపుమేరకు బిజెపి సభ్యత్వం మండల ప్రజలందరూ నమోదు చేసుకోవాలని అన్నారు. మండలంలోని గ్రామ గ్రామాన



భూత్ అధ్యక్షులు,మోర్చా అధ్యక్షులు, వివిధ పదవులు కలిగిన కార్యకర్తలు అందరూ కలిసి బిజెపి సభ్యత్వము గురించి ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా చెప్పి, సభ్యత్వం నమోదు చేసుకోవాలని వివరించేలా చూడాలని వారికీ విజ్ఞప్తి చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మార్వో విష్ణు సాగర్**

**జిల్లాలోనే కంగ్టిలో అత్యధిక వర్షపాతం**

**కంగ్టిలో 73.8 మిమి వర్షపాతం**



**అక్షరవిజేత,కంగ్టి** :భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో మండల ప్రజలు అందరూ కూడా ఇండ్లలోనే ఉండాలని అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావద్దని కంగ్టి ఎమ్మార్వో విష్ణు సాగర్ కోరారు. సంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా కంగ్టి మండలంలో 73.8మిమి వర్షం నమోదు అయినట్లు ఆయన తెలిపారు. కరెంటు స్తంభాల కి దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. శిధిలవస్థకు చేరిన ఇండ్లలో ఎవరైనా నివాసం ఉంటే వారిని వెంటనే పునరవస్థ కేంద్రాలకు తరలించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు అందరు కూడా స్థానిక గ్రామపంచాయతీలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. మండల రెవెన్యూ అధికారులు అన్నివేళలో అందుబాటులో ఉంటారని ఎక్కడైనా లోతట్టు ప్రాంతాలలో రోడ్లు కొట్టుకపోతే, చెరువులు నిండితే, నివాసపు ఇల్లు కూలిపోతే వెంటనే రెవేన్యూ శాఖ( 7569944234 , 9440956531) సంప్రదించాలని ఆయన మండల ప్రజలను కోరారు.

# 2న ప్రజావాణి కార్యక్రమం రద్దు, విద్యా సంస్థలకు సెలవు

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-భారీ వర్షాల నేపథ్యంలో ఈ నెల 2న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దుతో పాటు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు భారీ వర్షాల కారణంగా జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు ప్రస్తుత భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరం అయితే తప్ప ఎవరు బయటికి రాకూడదని ప్రజల రక్షణ కొరకు అధికార యంత్రాంగం నిరంతరం శ్రమిస్తుందని ప్రజలు భయాందోళన చెందవలసిన అవసరం లేదని వరద ప్రభావిత ప్రాంతాలు లోతట్టు ప్రాంతాల ప్రజల రక్షణ కొరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.6304686505 ఏర్పాటు చేయడం జరిగిందని అత్యవసర సేవలు నిమిత్తం ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర విజేత గజ్వేల్** :పాఠశాలను వీడిన నాటి నుండి నేటి వరకు వివిధ రంగాల్లో స్థిరపడిన విషయాలను నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు. మర్కుక్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-2009 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మర్కుక్ మండలంలోని ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కలుసుకున్నారు.15 ఏళ్ల తర్వాత అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు వారి వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి ఫోటోలు దిగారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి విద్యా బోధన చెప్పిన ఉపాధ్యాయులు రాజయ్య, వందన, లక్మణ స్వామి,ఎం ఈ ఓ రామకృష్ణ రావు, యాదగిరి క్రిష్ట రెడ్డి, పద్మ రెడ్డి, రాఘవ రెడ్డి , పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర విజేత గజ్వేల్** :విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు.జగదేవపూర్ మండలంలోని తీగుల్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 2003-2004 బ్యాచ్ ఆదివారం రోజున గజ్వెల్ లోని మహతి ఆడిటోరియంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంలో విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకోవడంతో పాటు 2004 సంవత్సరం నుంచి పూర్వ విద్యార్థి అయినా సభాధ్యక్షులు పన్నీరు శ్రీనివాస్ ప్రజా యుద్ధనౌక అవార్డు రావడంతో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సంయుక్తంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.21 సంవత్సరాల తర్వాత నాటి వారంతా ఒకచోట చేరి కలుసుకొని,ఇన్ని సంవత్సరాల తర్వాత స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరికి ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చదువుకునే రోజుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. స్పీచ్ లు,ఆటపాటలు,డ్యాన్సతో సందడి చేశారు.వారు ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని మాట్లాడుకున్నారు.ఇకనుంచి అందరం టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్ లలో బంధించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జాలని బలరాం,రమాదేవి,నర్సింహా రెడ్డి,శ్రీకాంత్,సాయి బాబా, అశోక్, కుమార్,బాలకృష్ణ, పర్శరాములు,కనక లక్ష్మి,మాధవి,వనిత,తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి దుంకుతున్న కోళ్ల పడకల్ పెద్ద చెరువు



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామం లో చెందిన పెద్ద చెరువు నిండు కుండల మరి అలుగు పారుతుంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దా ఎంపీడీవో శైలజ రెడ్డి, కోళ్ల పడకల గ్రామంలో ప్రజలు ఏంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు,

# తిరుమలకుంటలో ఘనంగా బోనాల జాతర

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంటలో బోనాలు జాతర మహిళలు ఘనంగా నిర్వహించారు



శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో మహిళలు బోనాలు ఎత్తి నాభిసిల(బొడ్రాయి)కి నీళ్లతో శుభ్రపరచి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ శివారులో ఉన్న ముత్యాలమ్మ తల్లికి.బోనాలు సమర్పించారు. రకరకాల పిండి వంటలు, పాలతో పయసాన్ని చేసి గ్రామ దేవతలకు సమర్పించారు. మహిళలు తమ కోరిన కోర్కెలు తీర్చేందుకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# అద్వానంగా పేరుకుపోయిన చెత్తకుప్పలు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో గల 4వ వార్డులో చెత్తకుప్పలు పెరుకుపోయాయని, డ్రైనేజి చెత్తాచెదరంతో నిండిందని వార్డు ప్రజలు తెలిపారు.చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వేదజల్లుతుందని, దోమలు విపరీతంగా పెరిగి ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోయారు.మున్సిపల్ అధికారులు స్పందించి, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వార్డు ప్రజలు కోరారు.

# శివగంగ రాజరాజేశ్వరి స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు

**అక్షర విజేత మహేశ్వరం** శివగంగ రాజరాజేశ్వరి



రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో ఫస్ట్ ఏ డీజే రంగారెడ్డి డిస్టిక్ కోర్టు కె పట్టాభి రామారావు, మరియు సిక్స్త్ ఏ డి జె సికింద్రాబాద్ కోర్ట్ శ్రీ వాణి, మరియు జూనియర్ సివిల్ జడ్జి మహేశ్వరం ఎం అపర్ణ, వచ్చి శివుని ఆశీస్సులు అమ్మ ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ శివగంగ దేవస్థానం చైర్మన్ అల్లే కుమార్, ఒగ్గు శంకర్, హరికిషన్ గౌడ్,మరియు రాజు పంతులు,జగదీష్ పంతులు, సాయి పంతులు, చిన్న పంతులు, పాల్గొనరు

అక్షర విజేత

## మేకలు, గొర్రెలు మేపడానికి వెళ్లొద్దు



**అక్షర విజేత, ఏర్గట్ల** : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి ఉధృతంగా కొన సాగుతున్న వర్షపు నీటి ప్రవాహం తో మండలంలోని తడ్పకల్,దొంచంద,గుమ్మిర్యాల్ గ్రామాల శివారులో ప్రవహిస్తున్న గోదావరి నది తో పాటు,బట్టా పూర్ పెద్ద వాగు,మండల కేంద్రం ఏర్గట్ల శివారు లో గల తీగల వాగు నీటి ప్రవాహం ను ఎస్సై రాము ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గోదావరి పెద్ద వాగు,తీగల వాగు ల్లో వర్షపు నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోందని,ప్రజలతో పాటు,అటు వైపు గేదెలు,మేకలు,గొర్రెలు మేపడానికి కాపరుల తో పాటు మత్సకారులు కూడా వెళ్లవద్దని సూచించారు. అర్ఐ సదానంద్,కానిస్టేబులు గంగాధర్,కిషోర్ తదితరులు ఎస్సై వెంట ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై దామోదర్

**అక్షర విజేత గజ్వేల్.:** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వాళ్ళ మర్కుక్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దామోదర్ అన్నారు . ఈ సందర్భంగా ఎస్ ఐ దామోదర్ మాట్లాడుతూ ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని



ముఖ్యంగా కరెంటు స్తంభాలను తాకరాదు, అలాగే ఇంటిలో కూడా చేతులతో కరెంటు వస్తువులను ముటుకోరాదు అని, వర్షం పడుతున్నప్పుడు చెట్ల కింద నిలబడకూడదు అని అన్నారు. భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో చిన్నారులు మరియు వృద్ధులను జాగ్రత్త చూసుకోవాలని సూచించారు. తాత్కాలింగా నిర్మాణాలు లేదా ప్రమాదకర ఇండ్లలో, ఉండకూడదని వారు అన్నారు. ఒకవేళ పునరావసం అవసరమైతే బంధువుల ఇండ్లలో ఉండాలని, ఒకవేళ ఏ వసతి లేనట్టుయితే చుట్టుపక్కన ఉన్న ప్రభుత్వ భవనాలలో ఉండాలని అన్నారు అత్యవసర పని ఉంటే తప్ప ప్రజలు ఎవరు కూడా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు . మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో వేడి చేసిన నీటిని త్రాగాలని అన్నారు.

## రహదారులు మరమ్మత్తులు చేస్తున్న పోలీసులు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**భారీ వర్షాల కారణంగా మండలంలోని చెరువులు కాలువలు ప్రమాదకరంగా మారాయి రోడ్లపై నుంచి నీళ్లు పొంగిపొరడంతో రహదారులు కోతకు గురవుతున్నాయి మల్యాల నుండి మానాల,పెగడపెల్లి వెళ్లే రహదారి కోతకు గురు రాకపోకలకు ఇబ్బంది అవడంతో సీఐ నీలం రవి,ఎస్ఐ నరేష్ జెసిబి సాయంతో రోడ్డు మరమ్మత్తులు చేయించారు. నూక పెల్లి నుండి రామన్నపేట వెళ్లే దారిలో రోడ్డుపైన నీళ్లు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు కాగా దాన్ని జెసిబి సహాయంతో కాలువ తీసి వరద కాలువలోకి మళ్లించారు.



## విద్యా రంగ సమస్యలు పరిష్కరించకుంటే ఇక సమరమే

**గుండి వంతెన పూర్తి చేయాలి**

**ఖిరిడి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి**

**భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ డిమాండ్**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా విద్యరంగ పరిస్థితి చాలా అధ్వానంగా మారాయి, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అందచందంగా అన్నట్లు విద్యరంగ వ్యవస్థ ఆ విధంగా ఉంది, వసతి గృహాలలో మెనూ పాటించకుండా నాసిరకమైన భోజనం తినుబండారాలు ఇస్తూ విద్యార్థులను అవస్థలకు గురి చేస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వము మెస్ చార్జీలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్ అని నియమించాలి, సుమారుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 12 ఉన్నాయి వాటికి రెగ్యులర్ ప్రిన్సిపాల్ కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారు, అన్నిటికి ఆ ఇద్దరే ఇన్చార్జిలు వెంటనే రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియమించాలి, అదేవిధంగా ఆసిఫాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకి ప్రహరీ గోడ మంజూరు చేయాలి, మూత్రశయాలు మరుగుదొడ్లు నిర్మించాలి, అదనపు గదులు కొరకు నిధులు మంజూరు చేసి గదులు నిర్వహించాలి, అదేవిధంగా సెమినార్ హాల్ నిర్మించాలి మైదానం చదును చేసి విద్యార్థులకు ఆడుకోవడానికి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలి, అంతేకాదు మోడల్ డిగ్రీ కళాశాలకు రోడ్డు సౌకర్యం త్రాగునీటి సౌకర్యం మైదానం, ప్రహరి గోడ, మరియు 363 జాతీయ రహదారి వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ఎస్సీ బాలుర వసతిగృహానికి అదనపు గదుల కోసం నిధులు మంజూరు చేయాలి, కేజీబీవీ ఆసిఫాబాద్ కళాశాల భవనము పూర్తి అయింది దాన్ని వెంటనే ప్రారంభించాలి, పోస్ట్మెట్రిక్ బాలికల బీసీ హాస్టల్ కి సొంత భవనము పూర్తి దశలో ఉంది, దాన్ని త్వరగా పూర్తిచేసి భవనం ప్రారంభించాలి, రెబ్బెన, ఆసిఫాబాద్, కాగజ్నగర్, మండలాల్లో మైనార్టీ ఎస్సీ, ఎస్టీ బీసీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి, వాటికి సొంత భవనాలు కొరకు స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసి భవనాలు పూర్తి చేయాలి సొంతభవనాలు లేక కిరాయి భవనాల్లో వసతి గృహాలు ఉండడం వల్ల కోట్ల రూపాయలు కిరాయిలకు ఇచ్చి ప్రభుత్వ



ధనం వృధా అవుతుంది, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు స్పందించి వసతిగృహాలకు సొంత భవనాలు అదనపు భవనాలు కొరకు విధులు మంజూరు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో విద్యార్థులతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం అదేవిధంగా గత కొద్ది సంవత్సరాలుగా ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామానికి వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలు బంద్ అవుతున్నాయి, విద్యార్థులు బడికి పోవాలంటే తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వంతెనను వెంటనే పూర్తి చేయాలని డివైఎఫ్ఐ గా కోరుతున్నాం, అదేవిధంగా వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో తరాలు మారిన ప్రభుత్వాలు మారిన ఒక్క కిలోమీటర్ రోడ్డు మాత్రం మారడం లేదు, ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామాలపై ఎందుకు వివక్షత చూపుతున్నారు రోడ్డు నిర్మాణ పనులు ఎందుకు చేపట్టడం లేదు వెంటనే ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని పైన తెలిపిన సమస్యలపై జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము లిఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికనంద్, గొడిసెల కార్తీక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి, దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరు సతీష్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాడి తిరుపతి అదేవిధంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చిట్టి భారతి అక్షయ, గోగర్ల ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి:

**– ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**అక్షరవిజేత, మానకొండూరు:**రెండు రోజులుగా కురిస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా వరద ఉధృతి పై అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆప్రమత్తంగా ఉండాలని సూచించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లాలోని ప్రాజెక్టుల వరుద ఉధృతిని మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్ తో కలిసి సందర్శించారు. ఆదివారం లోయర్ మానేరు డ్యాం చొప్పదండి నియోజకవర్గం లోని నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామాన్ని సందర్శించి అధికారుల అప్రమత్తంగా ఉండాలని వరద ఉదృతి పెరుగితే ప్రజలను పునర్వాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. మానకొండూరు నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే సమాచారం అందించాలని వరద ప్రవహిస్తున్న రోడ్డు మార్గాలు, వాగుల వైపు ప్రజలకు వెళ్లకుండా వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. రేణికుంట బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిస్తూన్న మోయ తుమ్మెద వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. గుండ్లపల్లి – గన్నేరువరం రోడ్డుపై ప్రవహిస్తున్న గుండ్లపల్లి చెరువు మత్తడిని సందర్శించారు.



తిమ్మాపూర్ మండలం, కొత్తపల్లి గ్రామంలో రెడ్డి కాలనీలో ఇండ్లలోకి వచ్చిన నీటిని పరిశీలించి వెంటనే వరద నీరు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఇంకా భారీ వర్షాలు ఉన్నందున చెరువులు, వాగులు, రిజర్వాయర్లో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అటువైపు వెళ్ళవద్దని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇల్లంతకుంట మండలంలో పలు గ్రామాల్లో ఇండ్లలోకి నీరు రావడం మరియు పలు చోట్ల లో లెవల్ బ్రిడ్జి తెగిపోవడం రోడ్లు కొట్టుకోపోవడంతో ప్రజలు బయటకి వెల్లవద్దని అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

## అధికారులు అందుబాటులో ఉండాలి

**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ స్యాగన్**

**అక్షర విజేత నిజాంసాగర్**రాష్ట్రంలో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వలన లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అన్నారు ఆదివారం నిజాంసాగర్ మండలంలోని నాగమడుగు లో లెవన్ బ్రిడ్జి పై ఉద్రికంగా నీరు ప్రవహిస్తుండడంతో కలెక్టర్ పరిశీలించారు నిజాంసాగర్ పరిధిలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు అధికారులు ముందస్తుగానే చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెల్లడించారు నాగమడుగు నీరు ఉద్రికంగా ప్రవహిస్తున్నడంతో నాగమడు




ఎగువ భాగంలో అచ్చంపేట్ ఇతర గ్రామాల ప్రజలు రాకపోకలు జరగకుండా చూసుకోవాలని నిజాంసాగర్ తాసిల్దార్ బిక్షపతికి ఆదేశించారు పురాతనమైన ఇంట్లో ఉన్నవారిని రక్షించాలని జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు నిజాంసాగర్ తాసిల్దార్ బిక్షపతి ఆర్ఐ అంజయ్య

అక్షర విజేత

# సూర్యాపేటలో సాగర్ ఎడమ కాలువకు గండి.



**అక్షర విజేత నల్లగొండ బ్యూరో.**సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువకు గండి పడింది. మండలంలోని రామచంద్రాపురం వద్ద కాలువకు గండి పడి కట్ట కొట్టుకుపోయింది. దీంతో పంట పొలాల ద్వారా గ్రామంలోకి వరద నీరు చేరుతున్నది. గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా గత నెల 6న కూడా సాగర్ లో లెవల్ కాలువకు గండిపడిన విషయం తెలిసిందే. నల్లగొండ జిల్లా అనుముల మండలం మారేపల్లి వద్ద కాలువకు గండి పడటంతో నీరు పొలాల్లోకి చేరింది. ఇక మూసీ ఎడమ కాలువకు కూడా గండి పడింది. ఆదివారం మధ్యాహ్నం పిల్లలమర్రి, పిన్నాయిపాలెం మధ్య ఎడమ కాలువకు గండిపడింది. దీంతో నీరు వృధాగా పోతున్నది. దీంతో సమీపంలోని పంటపొలాల్లోకి వరద నీరు పోతున్నది. గండిపడిన ప్రదేశానికి ఇరిగేషన్ అధికారులు చేరుకున్నారు. గండిని పూడ్చడానికి ప్రయత్నిస్తున్నారు.

# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీ సురేష్ షెట్కార్



అక్షరవిజేత,కంగ్టి :భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని,అత్యవసరమైతేనే బయటకు వెళ్ళాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెండు,మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మరో రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. వర్షాల వల్ల తడిసిన కరెంటు స్తంభాలు,విద్యుత్ తీగలు,ఇనుప స్తంభాలు తాకకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంట్లో విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు బయటకు రాకుండా చూసుకోవాలని , రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలు,తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల వద్దకు వెళ్లొద్దన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళలో ఉండే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీ కాలువలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో రాయికల్ మండలంలో పర్యటించిన జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ డా:పి రాంబాబు



**అక్షర విజేత, రాయికల్:** భారీ వర్షాల నేపథ్యంలో రాయికల్ మండల కేంద్రం నుండి (రొడ్డాం లు అనుసంధానం అయిన) గ్రామాలకు వెళ్లే మండలంలోని మైతాపూర్- రాయికల్, ఇటిక్యాల్- మూటపల్లి, రాయికల్- భూపతిపూర్ గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలను పరిశీలించి, రాయికల్ పెద్ద చెరువును సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం మహితాపూర్ నుండి అయోధ్యకు వెళ్లే బైపాస్ కల్వర్టు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందన ఆ మార్గంలో ప్రజలు ఎవరు వెళ్లవద్దని తెలిపారు.చెరువుల్లోకి, గోదావరిలోకి గాని ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళొద్దని, అత్యవసర పని ఉంటే మాత్రమే బయటకు వెళ్లాలని భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాయికల్ నుండి కోరుట్ల వెళ్లే రోడ్డు, ఇటిక్యాల్ వెళ్లే రోడ్డు, భూపతిపూర్ ఎక్స్ రోడ్ నుండి మూటపల్లి వెళ్లే రోడ్డు మరియు రాయికల్ నుండి జగిత్యాలకు వెళ్లే సింగరావుపేట రోడ్లు మూసి వేయడం జరిగిందని. మండల ప్రజలు అత్యవసరము ఉంటేనే మాత్రమే బయటకు వెళ్లాలని, మండల అధికారులు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలోప్రజలకు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు సూచిస్తూ, అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు తీసుకోవాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ వెంట రాయికల్ తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం, ఎం.పీ.ఓ, రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎ.ఇ.పి.ఆర్.%ఁ% (మునిసిపల్) ప్రసాద్, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ఉప్పొంగిన ఒర్రెలు

### నిలిచిపోయిన రాకపోకలు

### డిఎంఎఫ్టి నిధులతోనైనా పెద్ద వంతెన కట్టాలి

### భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డిమాండ్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం ఉల్లి పిట్ట డొర్లి క్యాంప్ ఒర్రే భారీ వర్షానికి ఉప్పొంగి పొర్లుతుంది, రాకపోకలు ఆగిపోయాయి ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, జిల్లా ప్రజా ప్రతినిధులు అధికారులు డిఎంఎఫ్టి నిధులను దుర్వినియోగం చేశారు తప్ప చిన్నచిన్న ఒర్రెలకు వంతెన కట్టలేకపోయారు, ఇప్పుడు వర్షాకాలం కావున భారీ వర్షాల వలన ఆకస్మితంగా ఒర్రెలు ఉప్పొంగి పరులుతున్నాయి ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చింది, మండలం లో ఎమ్మెల్యేలు ఇక్కడి నుంచే గెలుస్తున్నారు తప్ప ఈ మండలానికి చేసింది వారు ఒరగపెట్టింది ఏమీ లేదు ఎక్కడ దొరుకుతాయి అక్కడ గుంతల రోడ్లు, రోడ్ డ్యామ్స్ లు ఉన్నాయి, వాటికి వంతెనలు కట్టడంలో నిర్మించడంలో పూర్తిగా విఫలమయ్యారు తిర్యాణి మండలం పై అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎందుకు చిన్న చూపు అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గేదం టీకానంద్ ప్రశ్నించారు, జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో తెలియని మండలం ఉండి మార్గమధ్యంలో అనేక గ్రామాలు ఉన్నాయి వాటికి చాలా ఒర్రెలు ఉన్నాయి వాటికి వందనాలు అయినటువంటి పరిస్థితి ఉంది అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ ఒర్రెలకు వంతెనలు పూర్తి చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో అందరం చేస్తామని తెలియజేస్తున్నాము,ఈ కార్యక్రమంలో దయానంద్ లింబరావు రాజు లక్ష్మీ రాంసావు బాపురవు బొగరపు సాంబయ్య అఖిల్ బండి రవి కిషోర్ స్రవంతి పాల్గొన్నారు

# విశ్వహిందూ పరిషత్ రెబ్బెన ఖండ కమిటీ....



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**ఆదివారం రెబ్బెన కోదండ రామాలయంలో విశ్వహిందూ పరిషత్ రెబ్బెన ఖండ సమావేశం విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రేవెల్లి రాజలింగు అధ్యక్షతన నిర్వహించి రెబ్బెన ఖండ కమిటీని ప్రకటించడం జరిగింది మరియు ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి వేముల రమేష్ ముఖ్యఅతిగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మం గురించి వివరిస్తూ హిందుత్వం మతం కాదని ఒక ప్రాచీన జీవన విధానం అని తెలియజేస్తూ హిందువులు ఐక్యం కావలసిన ఆవశ్యకత గురించి వివరించారువిశ్వహిందూ పరిషత్ రెబ్బెన ఖండ కమిటీ 1) అధ్యక్షులు – లోకేష్ నాయుడు

2) ఉపాధ్యక్షులు – కంచర్ల వేణుగోపాల్3) కోశాధ్యక్షులు – కీర్తి మహేందర్4) కార్యదర్శి – గందె నర్సింహారాజ్5) సహ కార్యదర్శి–అంకం స్వామి6) సహ కార్యదర్శి–తవ్విటి మనిష్7) సహ కార్యదర్శి– పిప్పరే బాలకృష్ణ 8) బజరంగ్ దళ్ సంయోజక్–కంచర్ల సంజీవ్9) సత్సంగ్ ప్రముఖ్ –గన్ శ్యామ్ చౌడ10) గో రక్షిక్ సంయోజక్మన్యం కిరణ్ సభ్యులు1) తుషార్ కొడియార్ 2) మోర్లే లక్ష్మణ్ 3) అజ్మీర కృష్ణ 4) కోట్రంగి స్వామి 5) లావుడ్య తిరుపతి 6) చిలువేరు సాయి వికాస్ 7) రాజుల రాజ్ కుమార్ 8) కొట్రంగి సుప్రీత 9) పూదరి హరీష్ 10) మోర్లే పున్నం 11) వడాయి సాయి 12) పిప్రే బాలకృష్ణ 13) చౌదరి వెంకట నరేందర్ 14) మీసాల కిష్టయ్య 15) చౌదరి నరేందర్

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు జిల్లా సహకారదర్శి చౌహన్ సంతోష్ తాండూర్ ప్రఖండ కార్యదర్శి రామగిరి సతీష్ కార్యకర్తలు బైరి శివ ఎర్గటి పోషన్న పాల్గొన్నారు

# మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు



**అక్షర విజేత గజ్వేల్:**శ్రావణమాసం మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం నాడు సిద్దిపేట లోని మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ శివుని ఆజ్ఞ లేనిదే చీమైన కుట్టదన్నారు. అల్పాష్యుకుడు ఐన మార్కండేయుడు ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని అనునిత్యం స్మరించడం వల్ల చిరంజీవితత్వాన్ని పొందారన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు మలిపేద్ది నాగేందర్ పాల్గొన్నారు.

# ఓపెన్ డిగ్రీ అడ్మిషన్ తేదీ పొడిగింపు

**అక్షరవిజేత, దేవరకొండ**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డి ఆర్ ఏ ఓ యు లో వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో 2024- 25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి ఒక ప్రకటనలో తెలియజేశారు. లెర్నర్ సపోర్ట్ సెంటర్-121, దేవరకొండలో బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యందు డిగ్రీ చదువుటకు నోటిఫికేషన్ విడుదలైంది. ఆసక్తిగల విద్యార్థులు మీసేవ ఆన్లైన్ కేంద్రాల్లో ప్రాథమిక సమాచారం అందించి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని నిజ ధ్రువపత్రాలతో బీఆర్ఏఓయు అభ్యాసక కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.